తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక

# జనంసాక్షి

www.janamsakshi.org

ఖమ్మం - నల్లగొండ

భద్రాద్రి కొత్తగూడెం సూర్యాపేట
యాద్రాద్రి భువనగిరి

మంగళవారం
21 ఏప్రిల్ 2026

పేజీలు : 8




Follow :





## పేదల భూములపై రత్నం దౌర్జన్యం

- మైహోమ్ భూములంటూ ఎస్సీ కాలనీలో భూములకు ఫెన్సింగ్
- గతంలోనూ ఇదేవిధంగా ఫెన్సింగ్ వేసిన రత్నం
- ఫెన్సింగ్ చేసిన భూమిని కబ్జా చేసి ఇల్లు కట్టుకున్న వైనం
- గ్రామపంచాయతీ నోటీసులు జారీ :రత్నానికి పోలీసులు సపోర్ట్

**మేళ్లచెరువు (జనంసాక్షి):** కబ్జాదారులపై చర్యలు తీసుకోవాలని పోలీస్ స్టేషన్లో గ్రామపంచాయతీలో బాధితులు ఫిర్యాదు. మేళ్లచెరువు గ్రామపంచాయతీ పరిధిలోని 7వార్డు, సర్వే నెంబర్ 874లో గల ప్రభుత్వ భూముల కబ్జా పర్వం మళ్లీ మొదలైంది. మైహోమ్ సిమెంట్స్ పేరు చెప్పి ఆ కంపెనీ లో పనిచేస్తున్న కొంతమంది వ్యక్తులు ఈ ఖాళీ భూములకు ఫెన్సింగ్ వేస్తున్నారు. గత వారం రోజుల క్రితమే ప్రభుత్వ భూములు కబ్జా వ్యవహారం గ్రామపంచాయతీ దృష్టికి రావడంతో గ్రామపంచాయతీ అధికారులు మైహోమ్ సిమెంట్ సంస్థకు నోటీసులు జారీ చేసింది. వెంకటేశ్వర కళ్యాణమండపం ఎదురుగా ఉన్న భూముల్లో గతంలో కొంతమంది ఎస్సీలకు ప్రభుత్వం పట్టాల మంజూరు చేస్తుంది. పలువురు కబ్జాలో ఉండి గుడిసెలు నిర్మించుకున్నారు. గతంలో ఈ భూములు మైహోమ్ సిమెంట్ పరిధిలో ఉన్నట్లు అదే కంపెనీలో పనిచేస్తున్న రత్నం దౌర్జన్యం చేసి కొంత భూమిని కబ్జా చేశాడు. కబ్జా చేసిన భూమిలో ఇల్లు నిర్మించాడు. ప్రభుత్వ భూమిలో ఎటువంటి అనుమతులు లేకుండా నిర్మించినటువంటి ఇంటిని గత ప్రభుత్వం తీసుకొచ్చిన మిగతా 2లో



## ప్రాణాలకు తెగించి విధి నిర్వహణ

### ఫైర్ సిబ్బందిపై ఎమ్మెల్యే ప్రశంసల జల్లు!

**కోదాడ( జనంసాక్షి):** విపత్తుల సమయంలో అగ్నిమాపక సిబ్బంది అందిస్తున్న సేవలు అభినందనీయమని కోదాడ ఎమ్మెల్యే ఎన్. పద్మావతి రెడ్డి కొనియాడారు.ఏప్రిల్ 14 నుండి 20 వరకు జరిగిన అగ్నిమాపక వారోత్సవాల ముగింపు కార్యక్రమంలో భాగంగా, సోమవారం కోదాడ పట్టణంలోని బాలాజీ నగర్ అగ్నిమాపక కార్యాలయంలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. అనంతరం మాట్లాడుతూ ప్రాణ, ఆస్తి నష్టాలను నివారించడంలో అగ్నిమాపక సిబ్బంది పాత్ర వెలకట్టలేనిదని, వారు ప్రాణాలకు తెగించి విధి నిర్వహణ చేస్తున్నారని ఎమ్మెల్యే పేర్కొన్నారు.కోదాడ ఫైర్ స్టేషన్కు త్వరలోనే కొత్త ఫైర్ ఇంజన్ వాహనాన్ని మంజూరు చేయించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు.కార్యాలయ ఆవరణలో సిబ్బంది మరియు స్థానిక ప్రజల కోసం ఓపెన్ జిమ ఏర్పాటు చేస్తామని ప్రకటించారు.వారోత్సవాల సందర్భంగా విద్యార్థులకు నిర్వహించిన వ్యాసరచన, క్విజ్ పోటీలలో విజేతలకు బహుమతులు అందజేశారు. అలాగే కార్యాలయ ఆవరణలో మొక్కలు నాటారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ ఎర్నేని కుసుమ, జిల్లా ఫైర్ ఆఫీసర్ వై. కృష్ణారెడ్డి, స్టేషన్ ఫైర్ ఆఫీసర్ డాక్టర్ బాబు మరియు ఇతర ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.



### వరి పంటకు అవసరానికి రాని


## గోదావరి జలాలు

### గోదావరి జలాలతో రైతులకు ప్రయోజనం ఎక్కడ?

**మోత్కూరు ఏప్రిల్ 20 (జనంసాక్షి)** యాదాద్రి భువనగిరి జిల్లా మోత్కూర్ మండలంలోని బిక్కేర్ల వాగులో గోదావరి జలాలు ప్రవేశిస్తున్నప్పటికీ, రైతులకు వాటి వల్ల ఎలాంటి మేలు జరగడం లేదని స్థానిక రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వరి పంటకు అత్యవసరమైన సమయంలో నీటి సరఫరా లేకపోవడం, అవసరం లేని సమయంలో జలాలు రావడం వల్ల రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొం టున్నారు. రైతుల ప్రకారం, వరి నాట్లు వేసే సమయంలో మరియు పంట పెరుగుదల దశలో నీరు అందక పంటలు ఎండిపోతున్నాయి. కానీ పంట కోత సమయానికి గోదావరి జలాలు బిక్కేర్ల వాగులోకి చేరడం వల్ల ఎలాంటి ఉపయోగం లేకుండా పోతోంది. అంతేకాకుండా, అవసరం లేని సమయంలో వాగులోకి అధికంగా నీరు రావడం వల్ల కొన్ని పొలాల్లో నిల్వ నీరు చేరి పంటలకు నష్టం కలిగే పరిస్థితులు కూడా కనిపిస్తు న్నాయి. రైతులు పెట్టిన ఖర్చులు తిరిగి రాక ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నారు. ఈ నేపథ్యంలో రైతులు ప్రభుత్వం మరియు సాగునీటి శాఖ అధికారులను కోరుతూ?పంట అవసరాలకు అనుగుణంగా సమయానికి గోదావరి జలాలు విడుదల చేయాలని విజ్ఞప్తి చేస్తున్నారు. లేకపోతే నీరు ఉన్నా రైతులకు ఉపయోగం లేకపోవడం బాధాకరమని వారు అంటున్నారు. మోత్కూర్ బిక్కేర్ల వాగు పరిసర ప్రాంత రైతుల సమస్యలను వెంటనే పరిష్కరించి, సరైన సమయంలో సాగునీరు అందేలా చర్యలు తీసుకోవాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

## ధర్మాపురంలో రాజకీయ కక్షలు

### రేషన్ కార్డులు పింఛన్లపై ఒత్తిళ్లు చేస్తున్నారంటూ ఆరోపణలు



**మోత్కూరు ఏప్రిల్ 20 (జనంసాక్షి):** యాదాద్రి భువనగిరి జిల్లా మోత్కూర్ మున్సిపాలిటీ పరిధిలోని ధర్మాపురం ప్రాంతంలో రాజకీయ ఉద్రిక్తతలు మరింత పెరుగుతున్నాయి. ప్రతిపక్ష టిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలపై కాంగ్రెస్ పార్టీకి చెందిన స్థానిక నాయకుడు కక్షపూర్వకంగా వ్యవహరిస్తున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇటీవల జరిగిన ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి సహకరించలేదనే కారణంతో సుమారు 20 కుటుంబాలను లక్ష్యంగా చేసుకుని, వారి రేషన్ కార్డులు మరియు వృద్ధాప్య పింఛన్లను తొలగించేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయని బాధితులు పేర్కొంటున్నారు. అధికారుల చుట్టూ తిరుగుతూ ఈ చర్యలకు ఒత్తిడి తీసుకొస్తున్నారని వారు ఆరోపిస్తున్నారు. ఈ అంశంపై స్థానిక ప్రజలు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ప్రజలకు సేవ చేయాల్సిన నాయకులు ఇలాంటి చర్యలకు పాల్పడటం సరికాదని వారు అంటున్నారు. గతంలో కూడా ఇలాంటి చర్యలకు గ్రామ ప్రజలు గట్టి సమాధానం ఇచ్చినప్పటికీ, ఇప్పటికీ మార్పు కనిపించడం లేదని విమర్శిస్తున్నారు.అదేవిధంగా, రేషన్ కార్డులు, పింఛన్ల తొలగింపుకు సంబంధించిన దరఖాస్తులపై గ్రామానికి సంబంధం లేని వ్యక్తుల సంతకాలు ఉన్నట్లు ఆరోపణలు ఉన్నాయి. ఈ విషయంపై స్పష్టత కోరినా, సంబంధిత వ్యక్తులు స్పందించడం లేదని తెలుస్తోంది. ఇలాంటి చర్యలు ప్రజల ఓటు హక్కును దుర్వినియోగం చేసే ప్రయత్నంగా భావిస్తున్నామని స్థానికులు పేర్కొన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, స్థానిక ఎమ్మెల్యేలకు ఈ విషయంపై సంబంధం లేదని, కొందరు స్థానిక నాయకులు స్వేచ్ఛగా వ్యవహరిస్తున్నారని ఆరోపిస్తున్నారు. ధర్మాపురం ప్రజలు ఈ ఘటనపై అప్రమత్తంగా ఉండాలని, ప్రజాస్వామ్య విలువలను కాపాడాలని స్థానిక నాయకులు పిలుపునిచ్చారు.

## రైతులు బ్యాంకు సేవలను వినియోగించుకోవాలి

### ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి

**చిలుకూరు, ఏప్రిల్ 20 (జనంసాక్షి):** మండల కేంద్రంలోని నల్గొండ జిల్లా సహకార కేంద్ర బ్యాంకుకు అనుబంధంగా రాష్ట్ర ప్రభుత్వ భాగస్వామ్య శాఖను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సోమవారం స్థానిక ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ చిలుకూరు మండల కేంద్రంలో శాఖను ఏర్పాటు చేయడం వల్ల ఈ బ్యాంకు ద్వారా ఈ ప్రాంత రైతులకు ప్రయోజనం కలగడంతో పాటు లాభం ఉంటుందని ఆమె పేర్కొన్నారు. ఈ బ్యాంకు ద్వారా లభించే రుణాలు ఇతర ఆర్థిక సేవలు నేరుగా రైతులకు చేరడం వల్ల వారికి సాగు పనుల్లో వెసులుబాటు కలుగుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో చిలుకూరు గ్రామ సర్పంచ్ కొల్లు పుల్లమ్మనాగయ్య, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కీతా వెంకటేశ్వర్లు, పింద్రాతి హనుమంతరావు, ఎడవల్లి పుల్లారావు, బ్యాంకు ఉన్నతాధికారులు, స్థానిక రైతులు, పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# దేశ్‌ముఖి మహిళా ఆర్మీ డిగ్రీ కళాశాలలో ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం

**○ఏప్రిల్ 30లోగా దరఖాస్తులు సమర్పించాలి**

**○అర్హత కలిగిన మహిళా అభ్యర్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి**

**○ప్రిన్సిపాల్ డా. కే. శ్రీలత**



**భూదాన్ పోచంపల్లి, ఏప్రిల్ 20 (జనంసాక్షి):**
మండలంలోని దేశ్‌ముఖి గ్రామంలో ఉన్న తెలంగాణ సాంఘిక సంక్షేమ మహిళా ఆర్మీ డిగ్రీ కళాశాలలో 2026?27 విద్యా సంవత్సరానికి గాను ప్రవేశాలు ప్రారంభమైనట్లు కళాశాల ప్రిన్సిపాల్ డా. కే. శ్రీలత ఒక ప్రకటనలో తెలిపారు. అర్హత కలిగిన మహిళా అభ్యర్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు. అర్హతల ప్రకారం తెలంగాణ ఇంటర్మీడియట్ విద్యా బోర్డు లేదా తత్సమాన సంస్థ నిర్వహించిన సీనియర్ ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్ష (ఫిబ్రవరి/మార్చి 2026)కు హాజరైన మహిళా అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవచ్చు. తల్లిదండ్రులు/సంరక్షకుని వార్షిక ఆదాయం గ్రామీణ ప్రాంతాల్లో రూ. 1,50,000 మరియు పట్టణ ప్రాంతాల్లో రూ. 2,00,000 మించకూడదు. తహసీల్దార్ జారీ చేసిన తాజా ఆదాయ ధృవీకరణ పత్రం సమర్పించాలి. అభ్యర్థి ఎత్తు కనీసం 152 సెం.మీ. ఉండి, బరువు 43 నుండి 58 కిలోల మధ్య ఉండాలి. ఈ నెల 20వ తేదీ నుండి 30వ తేదీ వరకు కళాశాలలో నేరుగా దరఖాస్తులను సమర్పించాలి. మే 1వ తేదీ నుండి 6వ తేదీ వరకు ఎంపిక పోటీలు నిర్వహించబడతాయి.
ఎంపిక ప్రక్రియలో భాగంగా శారీరక ధారుడ్య పరీక్ష, వైద్య పరీక్ష, రాత పరీక్ష, ముఖాముఖి నిర్వహించి తుది మెరిట్ జాబితా విడుదల చేస్తారు. కళాశాలలో ఎంపీసీ, ఎంఎస్సీఎస్, ఎంజెడ్‌సీ, బీజెడ్‌సీ, బీఏ, బీకాం (జనరల్), బీకాం (కంప్యూటర్స్) కోర్సులు అందుబాటులో ఉన్నాయని, డిగ్రీతో పాటు ఆర్మీ ట్రైనింగ్, ఎన్‌సీసీ, ఎన్ఎస్ఎస్, యూపీఎస్సీ కోచింగ్ వంటి ప్రత్యేక సదుపాయాలు కలవని ప్రిన్సిపాల్ తెలిపారు. ఇతర వివరాల కోసం కళాశాల కార్యాలయంలో సంప్రదించవచ్చని, సందేహాలకు 8184813121, 7995010687 నంబర్లను సంప్రదించాలని సూచించారు.

# పేదల భూములపై రత్నం దౌర్జన్యం

జీవో నెంబర్ 59 ద్వారా రెగ్యులరైజ్ చేసుకున్నాడు. అదే తరహాలో ఇప్పుడు కూడా ఈ భూములు తమవెనంటూ మరల దౌర్జనకాండకు తెగించాడు.

**కబ్జాదారులకు పోలీసులు సపోర్ట్**
మైహోమ్ సిమెంట్ సంస్థ పేరు చెప్పి ఎస్సీ కాలనీలోని ప్రభుత్వ భూములకు ఫెన్సింగ్ వేస్తున్న కబ్జాదారులకు మేళ్లచెరువు గ్రామపంచాయతీ అధికారులు నోటీసులు జారీ చేశారు. నోటీసులకు సమాధానం ఇవ్వకుండా కబ్జాదారులు పోలీస్ స్టేషన్కు చేరారు. పోలీస్ స్టేషన్ నుండి ఎస్సీలకు, ఎస్సీలకు మద్దతు తెలిపిన గ్రామపంచాయతీ పాలకవర్గ సభ్యులకు పోలీసు అధికారులు ఫోన్ చేసి బెదిరింపులకు దిగుతున్నారు. గ్రామపంచాయతీలో సమస్య పరిష్కరించుకోవాలని అధికారులు చెప్పినప్పటికీ పోలీస్ స్టేషన్ రావాలంటూ దౌర్జన్యానికి దిగుతున్నారు.

**బాధితులు పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు**
గతంలోని ప్రభుత్వ భూములో కబ్జాలో ఉండి పొజిషన్ సర్టిఫికెట్, ఇంటి పన్ను కలిగిన ఎస్సీ కాలనీవాసులు బాధితులు పోలీసులను, గ్రామపంచాయతీ అధికారులను ఆశ్రయించారు. కబ్జాదారులపై కేసు నమోదు చేయాల్సిన పోలీసులు... సదరు కబ్జాదారున్ని పోలీస్ స్టేషన్లో కూర్చోబెట్టి మర్యాదలు చేయడం గమనార్హం. కబ్జాదారులకు మద్దతుగా నిలిచిన గ్రామపంచాయతీ అధికారులను, బాధితులను సెటిల్మెంట్ కి పిలవడం కోసమెరుపు.



## ఘనంగా గంగమ్మ తల్లి జాతర వేడుకలు

**హాలియా ఏప్రిల్ 20 జనంసాక్షి**
హాలియా మున్సిపాలిటీ పరిధిలో సోమవారం నాడు. గంగమ్మ తల్లి వేడుకలు ఘనంగా నిర్వహించారు. గంగమ్మ తల్లి జాతర నాగార్జునసాగర్ మాజీ ఎమ్మెల్యే నోముల భగత్ పాల్గొని తల్లి దర్శనం చేసి కొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తి భావంతో కూడిన ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొని ఉత్సవ సౌరభాన్ని అనుభవించారు. ఈ సందర్భంగా మాట్లాడిన మాజీ ఎమ్మెల్యే నోముల్ భగత్ కుమార్ గారు, గంగమ్మ తల్లి ఆశీస్సులతో హాలియా ప్రజల శ్రేయస్సు, ప్రాంతాభివృద్ధి సాధిస్తామని తెలిపారు. మండల పార్టీ అధ్యక్షులు కూరాకుల వెంకటేశ్వర్లు, మున్సిపల్ వైస్ చైర్మన్ గౌని రాజా రమేష్ యాదవ్, బీఆర్ఎస్ కౌన్సిలర్ కడమంచి ప్రమీల శ్రీను, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ నల్గొండ సుధాకర్, మాజీ కౌన్సిలర్ అన్నేపాక శ్రీనివాస్, మాజీ మార్కెట్ డైరెక్టర్ సురభి రాంబాబు, నడ్డి బాలరాజు యాదవ్, చేగొండి కృష్ణ యాదవ్, చిట్టిప్రోలు శ్రీనివాస్, యూత్ అధ్యక్షుడు పగడోజు సైదాచారి, కారంపూడి రాజు, మేలోజు శ్రీనివాస చారి, పెరుమాళ్ల రాంబాబు, కురాకుల రవి యాదవ్, కిలారి కృష్ణ, రెడ్డిపల్లి జానకి రాములు, పున్నయ్య, భాస్కర్, రావుల మధు, వంశీ, వినోద్ తదితరులు పాల్గొన్నారు.

## గుడిపాటికి కవిరాజు స్మారక సాహితీ పురస్కారం



**సూర్యాపేట (జనంసాక్షి):**
క్రమం తప్పకుండా గత 58 సంవత్సరాలుగా ఏప్రిల్ 21 తేదీన జరిగే కవిరాజ్ కవి సమ్మేళనం నేటి సాయంత్రం జిల్లా కేంద్రంలోని సుధా బ్యాంకులో జరుగనుంది. ప్రతి సంవత్సరం తెలుగు రాష్ట్రాలలోని ప్రముఖులకు ఇచ్చే కవిరాజ్ స్మారక సాహితి పురస్కారం ఈ సంవత్సరం ప్రముఖ పాత్రికేయులు పాలపిట్ట సంపాదకులు, రచయిత గుడిపాటికి ప్రధానం చేయనున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రముఖ పాత్రికేయులు, కవి హెచ్ఆర్ కె విచ్చేయనున్నారు. మనం వికాస వేదిక ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఈ కార్యక్రమానికి మనం వికాస వేదిక అధ్యక్షులు పెద్దిరెడ్డి గణేష్ అధ్యక్షత వహించనున్నారు. విశిష్ట అతిథిగా సదా బ్యాంకు చైర్మన్ మీలా మహదేవ్, ఆత్మీయ అతిథులుగా వికాస్ విద్యాసంస్థల చైర్మన్ కె.రామదాస్ హాజరు కానున్నారు. పలువురు పుర ప్రముఖులు, కళాకారులు, పాల్గొనే ఈ కార్యక్రమంలో జిల్లా కవులచే కవి సమ్మేళన కార్యక్రమం ఉంటుంది.

# సీఎం సహాయనిది పేద ప్రజలకు వరం : ఎమ్మెల్సీ కోటిరెడ్డి



హాలియా జనం సాక్షి ఏప్రిల్ 20
సీఎం సహాయనిది పెద్ద ప్రజలకు వరమని ఎమ్మెల్సీ కోటిరెడ్డి అన్నారు సోమవారం నాడు హాలియాలో .నాగార్జునసాగర్ నియోజకవర్గంలోని వివిధ గ్రామాలకు చెందిన 53 మంది లబ్ధిదారులకు మంజూరైన 17 లక్షల 32 వేల రూపాయల చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ కోటిరెడ్డి మాట్లాడుతూ, అనారోగ్యంతో పేదలు ప్రైవేట్ ఆసుపత్రుల్లో చికిత్స తీసుకుని అప్పుల పాలు పడకుండా ఉండేలా సీఎం సహాయనిధి నుంచి ఆర్థిక సహాయం అందిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్ర కమంలో హాలియా మాజీ మార్కెట్ చైర్మన్ ఎక్కులూరి శ్రీనివాస్ రెడ్డి, పెద్దదేవులపల్లి గ్రామ సర్పంచ్ వెంకన్న యాదవ్, ఊట్కూరు సర్పంచ్ కురుమేటి వసుమతి నర్సింహా, మాజీ నందికొండ మున్సిపాలిటీ వైస్ చైర్మన్ ఆదాసు విక్రమ్, మాజీ కౌన్సిలర్ అన్నేపాక శ్రీనివాస్, మాజీ కోప్షన్ చాపల్ సైదులు, హాలియా పట్టణం బీఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి దోరెపల్లి వెంకటేశ్వర్లు, మాజీ ఉపసర్పంచ్ జలీల్, రాజవరం గ్రామ వార్డు సభ్యులు గడ్డమీది నాగార్జున, బాషం వెంకటేశ్వర్లు, పూసలపాడు తెలంగాణ ఉద్యమ నాయకులు ఖాసిం, ముస్లిం మైనార్టీ నాయకులు అంజాద్ ఖాన్, యువ నాయకులు దుబ్బ శివాజీ, అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షుడు మద్ది మడుగు మార్క్, ఎమ్మెల్సీ కెఆర్ యువసేన నాయకులు ఇసుక మల్లి, చింతకాయల నరసింహ మరియు లబ్ధిదారులు, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా పెద్దిరెడ్డి రాజా పుట్టినరోజు వేడుకలు

**సూర్యాపేట(జనంసాక్షి):**
కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పెద్దిరెడ్డి రాజా పుట్టినరోజు వేడుకలను సోమవారం జిల్లా కేంద్రంలోని ఆయన నివాసం వద్ద పలువురు ప్రముఖులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, అభిమానులు, మిత్రుల సమక్షంలో ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలలో భాగంగా ఆయనను గజమాలతో సన్మానించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ పెద్దిరెడ్డి రాజా భవిష్యత్తులో మరింత ఉన్నత పదవులు పొందాలని అన్నారు. భగవంతుడు ఆయనకు అష్టైశ్వర్యాలు, ఆయురారోగ్యాలు కల్పించాలని ఆకాంక్షించారు. సమాజ సేవలో మరింత ముందుకు సాగాలని కోరుతూ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ షఫీ ఉల్లా, వ్యవసాయ మార్కెట్ వైస్ చైర్మన్ గట్టు శ్రీనివాస్,సుధా బ్యాంక్ ఎండి, పెద్దిరెడ్డి గణేష్,గుడిపూడి వెంకటేశ్వరరావు, పెద్దిరెడ్డి కళ్యాణ్, కౌన్సిలర్లు డాక్టర్ వూర రామ్మూర్తి, నాగుల వాసు, జ్యోతి కరుణాకర్, గండూరి రమేష్, సర్పంచ్ భూక్య రాజా నాయక్, నాయకులు నేరెళ్ల మధు, కక్కిరేణి చంద్రశేఖర్,బైరబోయిన శ్రీనివాస్, గోదాల రంగారెడ్డి,నిమ్మల వెంకన్న, యామ ప్రభాకర్, రాచకొండ శ్రీనివాస్, తోట శ్యామ్, కొండగడుపుల సూరయ్య, మాచర్ల కృష్ణ తదితరులు పాల్గొన్నారు.



## ఎండ తీవ్రత పై జాగ్రత్త తప్పనిసరి : సిహెచ్‌ఓ చరణ్



**నూతనకల్ ఏప్రిల్ 20 (జనంసాక్షి)**
వడ దెబ్బ ఎండకాలంలో తీసుకోవలసిన జాగ్రత్తల గురించి అవగాహన కల్పించారు సోమవారం గ్రామంలో ఉన్న ఐకెపి కేంద్రాల్లో ఉన్న రైతులకుకూలీలకు వేసవిలో వడదెబ్బకు గురికాకుండా తీసుకోవలసిన జాగ్రత్తల గురించి ఉపాధి హామీ కూలీలకు సమావేశం నిర్వహించారు ఈ వేసవిలో ఎండల తీవ్రత ఎక్కువగా ఉండే అవకాశం ఉన్నందున ప్రజలు ఉదయం 11 గంటల లోపు సాయంత్రం 4 గంటల తరువాత పనికి వెళ్ళాలని సూచించారు గర్భిణీలు బాలింతలు చిన్న పిల్లలు 60 సంవత్సరాల పైబడిన వారు దీర్ఘకాలిక వ్యాదులతో బాధబడుతున్న వారు జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు వడదెబ్బ లక్షణాలు చెమట పట్టక పోవడం శరీర ఉష్ణోగ్రత పెరగడం వణకు పుట్టడం మగతగా ఉండడం ఫిట్స్ రావడం పాక్షికంగా అపస్మారక స్టితి లోకి వెళ్ళడం జరుగుతుంది అని వివరించారు తరుచుగా మంచినీళ్ల త్రాగడం మజ్జిగ నిమ్మ రసం కొబ్బరి నీళ్లు పడ్ల రసాలు తీసుకోవాలి అని సూచించారు అత్యవసర పరిస్థితుల్లో బయటికీ వెళితే కాళ్ళకు చెప్పులు ధరించడం టోపి గొడుగు తేలిక పాటి తెల్లని కాటన్ దుస్తులు ధరించాలని సూచించారు రోడ్ల పై దొరికే పానీయాలు తీసుకోకూడదని వారు కోరారు ప్రతి గ్రామంలో గ్రామ పంచాయతీ అంగన్వాడీ టీచర్లు ఆశ కార్యకర్తలు పోస్ట్ ఆఫీస్ ఫీల్డ్ అసిస్టెంట్లు రేషన్ డీలర్ ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉంచడం జరిగిందని అత్యవసర పరిస్థితుల్లో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం యందు వైద్య సేవలు వినియోగించు కావాలని సిహెచ్‌ఓ లావుడ్యా చరణ్ సూచించారు ఈ కార్యక్రమంలో సర్పంచ్ పాండవుల లింగయ్య, డా. శిరీష, వెంకన్న,ఉమారాణి ఆశా కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు.

## అక్రమ పశువుల రవాణా చేసే వారిపై కఠిన చర్యలు- సీఐ సతీష్



**బూర్గంపహాడ్ ఏప్రిల్ 20 (జనంసాక్షి)**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా :- ఎలాంటి అనుమతులు లేకుండా పశువులను తరలిస్తే కఠిన చర్యలు తప్పవని పాల్వంచ సీఐ సతీష్ అన్నారు. సోమవారం మండల పరిధిలోని మోరంపల్లి బంజర గ్రామంలోని పశువుల సంత ప్రాంతంలో సర్పంచ్ బొర్రా సుభద్ర అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆయన మాట్లాడుతూ పశువులు తరలించే క్రమంలో సంబంధిత పత్రాలు ఉండాలని, రైతులకు సంబంధించిన గేదెలను తరలించేటప్పుడు సంబంధిత వాహనంలో ఎక్కువ గేదెలను తరలించకుండా ట్రాలీ లాంటి ఆటోలో ఒకటి లేదా రెండు, మినీ వ్యాన్ లాంటి వాటిలో కనీసం నాలుగు మాత్రమే తరలించే విధంగా ఉండాలని, అవి కూడా అధికారుల అనుమతితో తరలించాలని, కొనుగోలు చేసుకున్న వారు తమకి పాడికి సంబంధించిన గేదలను తరలించాలని అన్నారు. దూరప్రాంతాలకైతే అదే ఆటోలో పశువులకి మేత, మంచినీటిని అందుబాటులో ఉంచుకొని కొంత దూరం ప్రయాణించిన తర్వాత విశ్రాంతి కోసం ప్రయాణం ఆపి అదే క్రమంలో మేత మంచినీటిని అందించాలని సూచించారు. గర్భిణి తో ఉన్న (సూడు) గేదలు, లేదా అప్పుడే పుట్టిన గేద దూడ సహా తీసుకువెళ్లే క్రమంలో తప్పకుండా సంబంధిత వెటర్నటీ డాక్టర్ను సంప్రదించి వారి అనుమతులతో తరలించాలని సూచించారు. సంత ప్రాంతం నుండి పశువులను కటిక శాలలకు తరలించవద్దని అట్టి వారి పై నిఘా ఏర్పాటు చేస్తున్నామని, తప్పకుండా అక్రమంగా తరలిస్తూ వ్యాపారాలు చేస్తే చట్టపరమైన చర్యలతో పాటు కొన్ని కఠిన చర్యలు కూడా తీసుకుంటామని తెలిపారు. జిల్లా అధికారుల ఆదేశాలను తాము తప్పకుండా అమలు చేస్తామని తెలిపారు. వ్యవసాయానికి ఉపయోగపడే ఎద్దులు సంత ప్రాంతంలో కొనుగోలు చేసుకుని వెళ్లే క్రమంలో అధికారుల సూచనలు తప్పకుండా పాటించాలని సూచించారు. ఎలాంటి అనుమతి లేకుండా పలు వాహనాల్లో పశువులను తరలించే క్రమంలో గాయాలు పాలైనా, ఎక్కువ ఒక్కదానికొకటి ఆనుకొని తరలించిన అట్టి వాహనాన్ని సీజ్ చేయడమే కాకుండా వారిపై చర్యలు తీసుకుంటామన్నారు. వారపు సంత ప్రశాంతంగా అధికారుల సూచనల మేరకు సంత నిర్వహించే నిర్వాహకులు నడుపుకోవాలని ఎలాంటి నిబంధనలు ఉల్లంఘించినా.. వారిపై చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్సై నాగ బిక్షం, పంచాయతీ కార్యదర్శి భవాని, వెటర్నరీ డాక్టర్ రాజేందర్, పంచాయతీ పాలకవర్గ సభ్యులు రెండా పుల్లారెడ్డి, యారం నాగిరెడ్డి, గ్రామ పెద్దలు సుబ్బరామిరెడ్డి, సీతారామరెడ్డి, దామోదర్ రెడ్డి, చేతుల పెద్ద రత్నం, సుబ్బారెడ్డి, నర్సిరెడ్డి, గ్రామస్తులు సంత నిర్వాహకులు తదితరులు ఉన్నారు.

## మధిర స్మశాన వాటికలో మహాప్రస్థానం ఏర్పాటు చారిత్రాత్మకం

### డిప్యూటీ సీఎం మల్లు భట్టి కృషికి ప్రజల సహకారం అవసరం..

### ప్రజల అభీష్టం మేరకే మహాప్రస్థానం ఏర్పాటుకు శ్రీకారం..



**మధిర, ఏప్రిల్ 20 (జనంసాక్షి) :** మున్సిపాలిటీ పరిధిలోని శివాలయం వద్ద హైదరాబాద్ జూబ్లీ లో ఉన్న మహాప్రస్థానం తరహా లా మధిర లో ఏర్పాటు చేయడానికి డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క ఆలోచన చేశారు. దీనికి ఒక స్వచ్ఛంద సంస్థ ముందుకు వచ్చి వారే స్వచ్ఛందంగా మహాప్రస్థానం ఏర్పాటుకు నిధులు సమకూర్చే విధంగా డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క దానికి అనుగుణంగా సుమారు 5 ఎకరాలలో మహా అద్భుతంగా. ప్రజల మెచ్చే విధంగా... భావిత తరాలు చెప్పుకునే.. విధంగా మహాప్రస్థానం ఏర్పాటుకు శ్రీకారం చుట్టినట్టు మధిర అభివృద్ధి కమిటీ సభ్యులు డాక్టర్ వాసిరెడ్డి రామనాథం, వేమిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, మిరియాల రమణగుప్త, బెజవాడ రవిబాబు, మున్సిపల్ చైర్పర్సన్ సామినేని సుజాత, కమిషనర్ సంపత్ కుమార్ పాలకమండలి సభ్యులు పేర్కొన్నారు. ఈరోజు రిక్రియేషన్ క్లబ్ లో మీడియా మిత్రుల అభిప్రాయం కుల సంఘాల అభిప్రాయం డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క తీసుకోమని చెప్పడంతో ఈరోజు ఈ సమావేశం ఏర్పాటు చేసి ఈ సమావేశంలో జర్నలిస్టుల అభిప్రాయాలను కుల సంఘాల అభిప్రాయాలను అభివృద్ధి కమిటీ తీసుకుంది. ఈ సందర్భంగా జర్నలిస్టులు కుల సంఘాలు కూడా మహాప్రస్థానం ఏర్పాటుకు సహకరిస్తామని మహాప్రస్థానం ఒక చారిత్రాత్మకమైనదని దానికి మా వంతు సహకారం అందిస్తామని సీనియర్ జర్నలిస్టులు ఉఎ అరుణ్, నాళ్ల శ్రీనివాసరావు,బాలస్వామి కొంగర మురళి నరసింహామూర్తి ఈ సందర్భంగా తెలియజేశారు. ప్రజల మనోభావాలు దెబ్బ తినకుండా, ఆచార సాంప్రదాయాలు పాటిస్తూ ప్రజల అభీష్టం మేరకు మహాప్రస్థానాన్ని ఏర్పాటు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్టులు కుల సంఘాలు ఇతర పెద్దలు పాల్గొన్నారు.

## తెలంగాణ రైతు సంఘం జిల్లా కమిటీ సభ్యులుగా చిట్టి మోదుల

**పెనుబల్లి ఏప్రిల్ 20 (జనంసాక్షి)**



తెలంగాణ రైతు సంఘం ఖమ్మం జిల్లా కమిటీ సభ్యులుగా చిట్టి మోదుల కృష్ణయ్య ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. తెలంగాణ రైతు సంఘం జిల్లా మహాసభలు తల్లాడ లో జరిగిన సందర్భంగా 41 మందితో నూతన జిల్లా కమిటీ ఏర్పడింది. ఈ కమిటీలో పెనుబల్లి మండలానికి చెందిన కృష్ణయ్యను జిల్లా కమిటీ మెంబర్ గా కమిటీ ప్రకటించింది. పెనుబల్లి మండల రైతు సంఘం అధ్యక్షునిగా మండలంలో జరుగుతున్న రైతు సమస్యలను ఎప్పటికప్పుడు పరిశీలించి అధికారులకు దృష్టికి తీసుకుపోయి సమస్యను పరిష్కరించడంలోనూ, జిల్లా రైతు సంఘం ఇచ్చిన పిలుపులను జయప్రదం చేయడంలోనూ కృష్ణయ్య కీలకంగా వ్యవహరించడం రైతు సంఘం జిల్లా కమిటీ గమనించి జిల్లా కమిటీ బాధ్యతలను అప్పగించింది. పెనుబల్లి మండలంలో తెలంగాణ రైతు సంఘాన్ని బలోపేతం చేసేందుకు శక్తివంచన లేకుండా కృషి చేస్తానని కృష్ణయ్య పేర్కొన్నారు.

## యు.ఎస్.ఎఫ్.ఐ రాష్ట్ర సహాయ కార్యదర్శిగా బొట్ల సాగర్

**ఖమ్మం, ఏప్రిల్ 20, (జనంసాక్షి) :**



భారత ఐక్య విద్యార్థి ఫెడరేషన్ (యు.ఎస్.ఎఫ్.ఐ) తెలంగాణ రాష్ట్ర సహాయ కార్యదర్శిగా ఖమ్మం జిల్లా కార్యదర్శి బొట్ల సాగర్ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. హైదరాబాద్లో జరిగిన రాష్ట్ర ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఈ నిర్ణయం తీసుకున్నారు. విద్యార్థి సమస్యల పరిష్కారానికి సమరశీల పోరాటాలు కొనసాగిస్తామని సాగర్ తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల విద్యా విధానాలపై ఉద్యమాలు చేపడతామని చెప్పారు.

### అంగన్వాడి టీచర్లకు మొబైల్ అందజేసిన ఎమ్మెల్యే

**టేకులపల్లి, ఏప్రిల్ 20 (జనంసాక్షి):**

టేకులపల్లి ఐసిడిఎస్ ప్రాజెక్టులోని అంగన్వాడి టీచర్లకు ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య చేతులు మీదుగా మొబైల్ లను అందజేశారు. టేకులపల్లి ఐసిడిఎస్ ప్రాజెక్ట్ ఆధ్వర్యంలో టేకులపల్లి మండలం లో సిడిపిఓ కె ఎం తారా ఆధ్వర్యంలో సోమవారం పోషణ పక్వాడ కార్యక్రమము నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తల్లులకు తక్కువ ఖర్చుతో ఎక్కువ పోషక విలువలు ఉన్న ఆహారాలు గురించితల్లులకు అవగాహనా కల్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య, జిల్లా అధికారి స్వర్ణలత లేలిన హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే చేతుల మీదుగా పిల్లలకు గ్రాడ్యుయేషన్ డే, గర్భిణీ స్త్రీలకు శ్రీమంతాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆత్మ కమిటీ చైర్మన్ మంగీలాల్, టేకులపల్లి ప్రాజెక్ట్ సూపెర్వైజర్స్ బి నిర్మల, కె అనురాధ, ఎండీ ఖలీదా బేగం, వాసవి, హిమబిందు, విజయకుమారి, పుష్ప, అన్నపూర్ణన స్వరాజ్యలక్ష్మి, ఆత్మ కమిటీ చైర్మన్ మంగీలాల్, కాంగ్రెస్ నాయకులు కోరం సురేందర్, ఈది గణేష్, మోకాళ్ళ వేషాలు, మండలం అంగన్వాడీ టీచర్స్ తల్లులు ఆయాలు తదితరులు పాల్గొన్నారు.





## వీకే రామవరంలో జాతర

**ములకలపల్లి (ఏప్రిల్ 21) జనంసాక్షి :**

మండలంలోని వికే రామవరం గ్రామంలో సమ్మక్క సారలమ్మ మహాలక్ష్మి తల్లి జాతర మహోత్సవం ఈనెల 21, 22, 23 తేదీలలో నిర్వహిస్తున్నట్లు జాతర నిర్వాహకులు తాటి రవి- సరోజిని పేర్కొన్నారు. 21వ తేదీ మంగళవారం నాడు మంగళతోరణం, బంధనము, గ్రామదేవలకు పూజలు, సమ్మక్క-సారక్క పడిగిద్దరాజుల వేల్పుల మంద మెలుగుట కార్యక్రమాలు ఉంటాయని, బుధవారం 22 వ తేదీన మహాలక్ష్మీతల్లికి బోనాలు, జంపన్న వాగులో భక్తుల స్నానాలు, పుట్టబంగారముల తెచ్చుట, కొలబియ్యం కొలుచుట, అరివేను కుండలు తెచ్చుట, అదేవిదంగా 23 వ తేదీ గురువారం నాడు చిలకలగుట్ట నుండి కంకవనం తెచ్చుట, అమ్మవార్లను గద్దెపై నిలుపుట, భక్తులు అమ్మవార్లకు మొక్కులు చెల్లించుట, అన్నదాన కార్యక్రమాలు చేస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో గురువులు గుంజి భవాని, దేవరబాల తాటి ఈశ్వరమ్మ, గద్దెల పూజారి తాటి చింపిరయ్య, కమిటి మెంబర్స్ సోడె స్వారాజు-శాంతిప్రియ, ఊకే ఈశ్వరి-సింగరాజు(లేటు), మడకం సాయి-కీర్తన, సున్నం వెంకటేశ్వర్లు- నాగమణి పాల్గొంటున్నట్లు తెలిపారు.

### రైతుబంధు సహా పథకాల లబ్ధికి

## ఫార్మర్ రిజిస్ట్రీ తప్పనిసరి

### జిల్లా వ్యవసాయ శాఖ అధికారి బాబురావు

**టేకులపల్లి,ఏప్రిల్ 20(జనంసాక్షి):**

ఇల్లందు మండలం చల్లాసముద్రం గ్రామంలోని మీ సేవ కేంద్రంలో సోమవారం నిర్వహించిన ఫార్మర్ రిజిస్ట్రీ నమోదు కార్యక్రమంలో జిల్లా వ్యవసాయశాఖ అధికారి బాబురావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన రైతులతో సమావేశమై ఫార్మర్ రిజిస్ట్రీ ప్రాధాన్యత, నమోదు విధానం, ప్రభుత్వ పథకాల లబ్ధి వంటి అంశాలపై విపులంగా అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వ్యవసాయశాఖ అధికారి బాబురావు మాట్లాడుతూ ప్రతి రైతు తప్పనిసరిగా ఫార్మర్ రిజిస్ట్రీలో నమోదు చేసుకోవాలని తెలిపారు. వచ్చే వర్షాకాలం సీజన్ నుండి ఫార్మర్ రిజిస్ట్రీలో నమోదు చేసుకున్న రైతులకు మాత్రమే రైతుబంధు సహా ప్రభుత్వ పథకాల లబ్ధి చేకూరుతుందని స్పష్టం చేశారు. అదే విధంగా పంట బీమా, వరి కొనుగోలు, పత్తి, మిర్చి, మొక్కజొన్న వంటి పంటల కొనుగోలు, యూరియా, ఇతర ఎరువుల సరఫరా వంటి సేవలు కూడా నమోదు చేసిన రైతులకు మాత్రమే అందుతాయని వివరించారు. ఆధార్, భూమి వివరాలు, బ్యాంక్ ఖాతా వివరాలతో సమగ్రంగా నమోదు చేయడం ద్వారా ప్రభుత్వ సేవలు పారదర్శకంగా,వేగవంతంగా రైతులకు అందుతాయని తెలిపారు. ఈ కార్యక్రమం లో మీ సేవ సిబ్బంది, వ్యవసాయ శాఖ సిబ్బంది రైతులకు అవసరమైన సాంకేతిక సహాయం అందిస్తూ నమోదు ప్రక్రియను సులభతరం చేశారు. రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొని తమ వివరాలను నమోదు చేసుకున్నారు. జిల్లాలోని ప్రతి రైతు సమీప మీ సేవ కేంద్రాలు లేదా వ్యవసాయ శాఖ అధికారు లను సంప్రదించి ఫార్మర్ రిజిస్ట్రీలో నమోదు చేసుకోవాలని వ్యవసాయశాఖ అధికారి బాబురావు సూచించారు. రైతుల అభ్యున్నతికి ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలకు సహకరించాలని కోరారు.






## మర్రిగూడ పీహెచ్‌సీలో వైద్య సేవలు పునఃప్రారంభం

**పీహెచ్‌సీ, సీహెచ్‌సీ వేర్వేరుగా విధుల నిర్వహణ**

**ప్రాథమిక ఆరోగ్య కేంద్రం తరలింపు లేదు" - అధికారుల స్పష్టీకరణ**

**నిబంధనల ప్రకారం విభజనతో ప్రజలకు త్వరిత సేవలు**

**మర్రిగూడ, ఏప్రిల్ 20 (జనంసాక్షి)**

మర్రిగూడ మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం (పీహెచ్‌సీ)లో వైద్య సేవలు పునఃప్రారంభమయ్యాయి. ప్రజలకు మరింత నాణ్యమైన, త్వరితగతిన సేవలు అందించేందుకు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం (పీహెచ్‌సీ), సామాజిక ఆరోగ్య కేంద్రం (సీహెచ్‌సీ) విభాగాలు వేర్వేరుగా విధులు నిర్వహించనున్నాయి.గత టీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో మర్రిగూడ మండలంలో 30 పడకల ఆసుపత్రి నిర్మాణం పూర్తయి 2023 జనవరి 3న వైద్య సేవలు ప్రారంభమైనాయి. అప్పటినుంచి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది 30 పడకల ఆసుపత్రిలోనే వైద్య సేవలు అందించారు. అయితే నిబంధనల ప్రకారం కమ్యూనిటీ హెల్త్ సెంటర్ మరియు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం విధులు వేర్వేరుగా ఉండటంతో, ప్రస్తుతం రెండు విభాగాలను విడదీసి ప్రత్యేకంగా నిర్వహించేందుకు చర్యలు చేపట్టారు. గత ఏడాది కాలంగా మర్రిగూడ పీహెచ్‌సీ అన్ని విభాగాల్లోనూ ఉత్తమ సేవలు అందించినందుకు రాష్ట్రస్థాయి అవార్డును సాధించింది. ఓపీ సేవలు, టీకాలు, గర్భిణీ స్త్రీల సంరక్షణ, పెరిగిన ప్రసవాల సంఖ్య, పౌష్టికాహార కార్యక్రమాల అమలులో మండల పీహెచ్‌సీ రాష్ట్రంలోనే ఆదర్శంగా నిలిచింది. కొద్ది రోజులుగా 'ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఇక్కడి నుంచి తరలిస్తున్నారు' అనే ప్రచారం జరుగుతోంది. దీనిపై స్పష్టత ఇస్తూ వైద్యాధికారులు మాట్లాడారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఎక్కడికీ తరలించడం లేదు. పీహెచ్‌సీ, సీహెచ్‌సీ సేవలను మరింత పటిష్టం చేసి, వేర్వేరుగా నిర్వహించడం ద్వారా ప్రజలకు త్వరితగతిన సేవలు అందుతాయి అని వెల్లడించారు.పీహెచ్‌సీ నూతన భవన నిర్మాణం కోసం స్థల సేకరణపై అధికారులు అన్వేషణ మొదలుపెట్టినట్లు సమాచారం. సీహెచ్‌సీ నుంచి ఏడు కిలోమీటర్ల దూరంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నిర్మించాలన్న నిబంధన అమలవుతుందో లేదో వేచి చూడాలి. ప్రస్తుతం పునఃప్రారంభమైన సేవలతో మండల ప్రజలకు స్థానికంగానే మెరుగైన వైద్యం అందనుంది. ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.




## ప్రతి ఒక్కరూ సేవా భావాన్ని కలిగి ఉండాలి

**సూర్యాపేట(జనంసాక్షి):**

అక్షయ తృతీయను పురస్కరించుకొని జిల్లా కేంద్రంలోని వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయంలో సోమవారం శ్రీవాసవి సేవా సమితి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నిరుపేద ఆర్యవైశ్యులకు సుమారు 5 వేల రూపాయలు విలువ గల నిత్యవసర సరుకులు, కూరగాయలను అందజేశారు.ఈ సందర్భంగా శ్రీవాసవి సేవా సమితి సూర్యాపేట జిల్లా అధ్యక్షులు బచ్చు పురుషోత్తం, ప్రధాన కార్యదర్శి దేవరశెట్టి నాగరాజు, కోశాధికారి సోమ ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ జిల్లా కేంద్రంలో మొదటిసారిగా శ్రీవాసవి సేవా సమితిని స్థాపించి నిరుపేద ఆర్యవైశ్యులకు ఆర్థిక సహకారం అందిస్తున్నట్లు తెలిపారు.ఈనెల 27 నుండి వేసవి సందర్భంగా విద్యార్థులకు బ్రాహ్మణ కళ్యాణ మండపంలో ఉదయం ఏడు గంటల నుండి ఎనిమిది గంటల వరకు సూర్యాపేట ఉన్నత యోగ శిక్షణ కేంద్రం గురూజీ చాడపాపిరెడ్డి ఆధ్వర్యంలో 15 రోజులపాటు యోగా శిక్షణ తరగతులు కూడా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సమాజ సేవే లక్ష్యంగా శ్రీవాసవి సేవాసమితి పనిచేస్తుందని, భాగస్వామ్యం కావాలని అనుకునే ఆర్యవైశ్యులు సంఘ సభ్యులుగా చేరి సేవలు అందించవచ్చని తెలిపారు. వనపర్తికి చెందిన పూరి సురేష్ శెట్టి ఏర్పాటు చేసిన శ్రీ వాసవి సేవా సమితి గత తొమ్మిది సంవత్సరాలుగా ఉమ్మడి తెలుగు రాష్ట్రాల్లో ఎన్నో సేవలు అందిస్తుందని కొనియాడారు.ఈ కార్యక్రమంలో సంఘ ఉపాధ్యక్షులు మిర్యాల సుధాకర్, కుంచమర్రి రాజశేఖర్,సహాయ కార్యదర్శి బచ్చు శ్రీనివాస్, కార్యవర్గ సభ్యులు వందనపు వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.



## నాణ్యమైన వైద్య సేవలు అందించాలి

**సూర్యాపేటలో దీక్ష హాస్పిటల్ ప్రారంభం**

**సూర్యాపేట(జనంసాక్షి):**

జిల్లా కేంద్రంలోని విద్యానగర్ లో గల డాక్టర్ రామ్మూర్తి హాస్పిటల్ సమీపంలో నూతనంగా ఏర్పాటు చేసిన దీక్ష హాస్పిటల్ ను సోమవారం ఘనంగా ప్రారంభించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన డాక్టర్ సందీప్ చౌదరి, డాక్టర్ సునీల్ కుమార్ మాట్లాడుతూ ఆసుపత్రికి వైద్యం కోసం వచ్చే ప్రజలకు నాణ్యమైన, మెరుగైన వైద్య సేవలను అందించాలని అన్నారు.వివిధ వైద్య సేవల కోసం పెద్ద నగరాలకు వెళ్లకుండా నేడు సూర్యాపేటలోనే అత్యాధునిక వైద్య సేవలు అందుబాటులోకి వచ్చాయని అన్నారు.అనంతరం దీక్ష హాస్పిటల్ మేనేజ్మెంట్ వారు మాట్లాడుతూ తమ హాస్పిటల్ నందు ఈఎన్టీ, స్కిన్, డెంటల్ విభాగంలో వైద్య సేవలు అందుబాటులో ఉన్నట్లు తెలిపారు.అత్యాధునిక వైద్య పరికరాలతో నూతనంగా ప్రారంభించిన తమ ఆసుపత్రి నందు లభించే వైద్య సేవలను సూర్యాపేట పట్టణ, పరిసర ప్రాంత ప్రజలు వినియోగించుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ శిల్ప, డాక్టర్ నాగు, డాక్టర్ విశాల్, హాస్పటల్ మేనేజ్మెంట్ జర్పుల రమేష్, ధరావత్ రాము, గుండగాని రవి, షేక్ నబీ తదితరులు పాల్గొన్నారు.




## ప్రయాణికుల దాహార్తికి ఉపశమనం

**భువనగిరి బస్టాండ్‌లో చలివేంద్రం ప్రారంభించిన డిపో మేనేజర్ మురళీకృష్ణ, కౌన్సిలర్ శ్రీలత**

**భువనగిరి, ఏప్రిల్ 20 (జనంసాక్షి)**

సమాజ సేవలో ముందుండే స్వచ్ఛంద సంస్థల సేవలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని యాదగిరిగుట్ట ఆర్టీసీ డిపో మేనేజర్ సీహెచ్ మురళీకృష్ణ అన్నారు.భువనగిరి కొత్త బస్టాండ్ ఆవరణలో శ్రీ సత్యసాయి సేవా సమితి ఆధ్వర్యంలో వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకుని ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని సోమవారం స్థానిక కౌన్సిలర్ శ్రీలతతో కలిసి ఆయన ప్రారంభించారు.ఈ సందర్భంగా మురళీకృష్ణ, కౌన్సిలర్ శ్రీలత మాట్లాడుతూ, గత కొన్ని ఏళ్లుగా శ్రీ సత్యసాయి సేవా సమితి సభ్యులు భువనగిరి బస్టాండ్‌లో వేసవికాలంలో చలివేంద్రం నిర్వహిస్తూ ప్రయాణికుల దాహార్తిని తీర్చడం అభినందనీయమన్నారు. ఇలాంటి సేవా కార్యక్రమాలు సమాజానికి ఆదర్శంగా నిలుస్తాయని కొనియాడారు.ఈ కార్యక్రమంలో సమితి సభ్యులు సోమ కృష్ణమూర్తి, కస్తూరి లక్ష్మీనారాయణ, సోమ సరస్వతి, వంగపల్లి అంజయ్య స్వామి, కుక్కడపు చంద్రశేఖర్, చింతపండు రాజు, పసుపునూరి వాణి, బుస్సా కృష్ణవేణి, గట్టు రమాదేవి, సామాజిక కార్యకర్త కొడారి వెంకటేష్, మాటూరి బాలేశ్వర్, జంపాల అంజయ్య, యాదగిరిగుట్ట డిపో ఆర్టీసీ అసిస్టెంట్ మేనేజర్ ప్రవీణ్ కుమార్, సిబ్బంది వెంకటయ్య, శ్రీధర్, గణేష్ తదితరులు హాజరయ్యారు.



## ఉపాధ్యాయుల ఆరోగ్యం దృష్ట్యా సమయపాలన మార్చాలి!

**ఎండల దృష్ట 2027 జనగణన (సెన్సెస్) శిక్షణ తరగతుల సమయపాలన మార్పు చేయాలని మునుగోడు ఇంచార్జ్ ఎమ్మార్వో నరేష్ గారికి వినతి పత్రం ఇస్తున్న టీఎస్ యుటిఎఫ్ నాయకులు**

**మునుగోడు ఏప్రిల్ 20 (జనంసాక్షి)**

మునుగోడు మండలంలో సెన్సెస్ 2027 నిర్వహణకు సంబంధించిన విధుల్లో సమయపాలన మార్పు చేయాలని కోరుతూ టీఎస్ యుటిఎఫ్ మునుగోడు మండల యూటీఎఫ్ ప్రతినిధులు మండల తాసిల్దార్ శ్రీ నరేష్ గారికి వినతిపత్రం సమర్పించారు. వేసవి కాలంలో ఎండలు అధికంగా ఉన్న నేపథ్యంలో ప్రస్తుతము ఎనిమిది గంటల నుంచి 5 గంటల వరకు ఉన్న సమయాన్ని మార్చి, ఉదయం 8 గంటల నుండి మధ్యాహ్నం 1 గంట వరకు శిక్షణను నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.అదేవిధంగా, సెన్సెస్ శిక్షణ తరగతులను వేసవి, ఎండల దృష్ట మునుగోడు మండల కేంద్రంలో కాకుండా నల్లగొండ జిల్లా కేంద్రంలో శిక్షణలను నిర్వహించాలని కోరారు. ఈ సందర్భంగా టీఎస్ యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి గేర నరసింహ మాట్లాడుతూ, ఉపాధ్యాయుల ఆరోగ్యం, భద్రత దృష్ట్యా వేసవి కాలంలో అనుకూలమైన సమయపాలన అవసరమని అన్నారు. ప్రభుత్వ కార్యక్రమాలు సమర్థవంతంగా అమలు కావాలంటే ఫీల్డ్ సిబ్బందికి అనుకూల వాతావరణం కల్పించాల్సిన అవసరం ఉందని తెలిపారు.ఈ కార్యక్రమంలో మునుగోడు మండల అధ్యక్షుడు బిక్కుమళ్ళ రాములు, ప్రధాన కార్యదర్శి పెరిక నరసింహ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి జన్మదిన వేడుకలు

**రామన్నపేట, ఏప్రిల్ 20 (జనంసాక్షి):**



నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య జన్మదిన వేడుకలు సోమవారం రామన్నపేట పట్టణ కేంద్రంలోని సుభాష్ సెంటర్ వద్ద బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పోషబోయిన మల్లేశం సర్పంచులు కంభంపాటి శ్రీనివాస్, గర్దాస్ విక్రమ్ జిల్లా నాయకులు బద్దుల రమేష్, ఎస్.కె చాంద్ మండల పరిషత్ మాజీ కోఆప్షన్ మెంబర్ ఎండి అమీర్ పట్టణ కార్యదర్శి జాడ సంతోష్ యువజన విభాగం మండల అధ్యక్షుడు బత్తుల వెంకన్న ఉప సర్పంచులు నల్ల స్వామి, చొప్పరి నరసింహ నాయకులు మంటి లింగస్వామి, బొడ్డు అల్లయ్య, రవ్వ నరసింహ, మందడి శ్రీధర్ రెడ్డి, రాస వెంకటేశ్వర్లు, చిన్నపాక శ్రీనివాసులు, గర్దాస్ కరుణాకర్, బుర్ర శ్రీశైలం, నల్ల సైదులు, బొడ్డుపల్లి రాజు, ఆవుల శ్రీధర్, మేడి కృష్ణ, వంగాల యాదయ్య, నారపాక రమేష్, వర్కల మల్లేష్, పోషబోయిన లింగయ్య, బొల్లం నరసింహ, వంగాల సాయికుమార్, గర్దాసు శ్రీకాంత్, పోషబోయిన నాగరాజు, రమేష్, శ్రీను, వెంకటేష్, యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

## చేనేత కార్మికుల ఆరోగ్యమే లక్ష్యం

**మున్సిపల్ చైర్‌పర్సన్ మొగుదాల పావని రమేష్**

**చౌటుప్పల్, ఏప్రిల్ 20 (జనంసాక్షి)**



చేనేత కార్మికుల ఆరోగ్యమే ప్రభుత్వ లక్ష్యమని మున్సిపల్ చైర్‌పర్సన్ మొగుదాల పావని రమేష్ గౌడ్, వైస్ చైర్‌పర్సన్ గోషిక వినయ్ అన్నారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 'ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక' కార్యక్రమంలో భాగంగా నేత కార్మికుల కోసం మున్సిపాలిటీ పరిధిలోని మార్కండేయ స్వామి దేవాలయ ప్రాంగణంలో సోమవారం ప్రత్యేక ఉచిత ఆరోగ్య శిబిరాన్ని నిర్వహించారు. వైద్యులు చేనేత కార్మికులకు పరీక్షలు నిర్వహించి, అవసరమైన వారికి ఉచితంగా మందులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డీఎంహెచ్ఓ యశోద, సుమన్ కళ్యాణ్, హ్యాండ్లూమ్స్ అండ్ టెక్స్టైల్స్ అసిస్టెంట్ డైరెక్టర్ శ్రీనివాస్ రావు, ఏడీవో మోహన్ రెడ్డి.తదితరులు పాల్గొన్నారు.



## రైతులు కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి : ఎమ్మెల్యే కుంభం

**వలిగొండ, ఏప్రిల్ 20( జనంసాక్షి)**

వలిగొండ మండలంలోని పహిల్వాన్‌పురం, మాందాపురం, నాతాళ్ళగూడెం, అక్కంపల్లి, లింగరాజుపల్లి గ్రామాలలో ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వడ్ల కొనుగోలు కేంద్రాలను భువనగిరి నియోజకవర్గ శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతులు పండించిన ధాన్యానికి గిట్టుబాటు ధర అందేలా రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోందని తెలిపారు. రైతులు ఎటువంటి ఇబ్బందులు లేకుండా తమ పంటను విక్రయించుకునే విధంగా కొనుగోలు కేంద్రాల నిర్వహణలో అన్ని చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.రైతులు కేంద్రాలకు తీసుకువచ్చే ధాన్యాన్ని ఆలస్యం లేకుండా వెంటనే కొనుగోలు చేసి, చెల్లింపులు సమయానికి జరిగేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.అదేవిధంగా కేంద్రాల వద్ద తాగునీరు, ఇతర కనీస సదుపాయాలు కల్పించాలని, రైతులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని తెలిపారు. రైతుల నుంచి వచ్చే ఫిర్యాదులను వెంటనే పరిష్కరించాలని, బాధ్యతాయుతంగా వ్యవహరించాలని అధికారులకు సూచించారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ అధికారులు, మండల, గ్రామాల ప్రజాప్రతినిధులు, నాయకులు, ఐకేపీ ప్రతినిధులు, రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## రాబోయే ఎన్నికలలో బయోమెట్రిక్ విధానం అమలు చేయాలి

**తెలంగాణ రాష్ట్ర ఎన్నికల కమిషన్ కు ఫిర్యాదు చేసిన లా స్టూడెంట్ నక్క శ్రీనివాస్**

**పాలక వీడు (జనంసాక్షి) :**



రాబోయే ఎన్నికలలో పారదర్శకతను పెంచేందుకు బయోమెట్రిక్ విధానాన్ని తప్పనిసరిగా అమలు చేయాలని సూర్యాపేట జిల్లా పాలక వీడు మండలం శూన్య పహాడ్ గ్రామానికి చెందిన లా కాలేజ్ విద్యార్థి నక్క శ్రీనివాస్ తెలంగాణ రాష్ట్ర ఎన్నికల కమిషన్‌కు సోమవారం ఫిర్యాదు సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజాస్వామ్య వ్యవస్థలో ఎన్నికల ప్రాముఖ్యతను గుర్తు చేస్తూ, ప్రస్తుతం కొన్ని ప్రాంతాల్లో డూప్లికేట్ ఓటింగ్, బోగస్ ఓటింగ్, ఇతరుల పేర్లతో ఓటు వేయడం వంటి అక్రమాలు జరుగుతున్నాయని ఆయన పేర్కొన్నారు. భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 243ఐ, 243జెం, ప్రకారం స్వతంత్ర, నిష్పక్షపాత ఎన్నికలు నిర్వహించడం రాష్ట్ర ఎన్నికల సంఘం బాధ్యత అని. అలాగే ఆర్టికల్ 14 (సమానత్వ హక్కు), ఆర్టికల్ 326 (ఓటు హక్కు) ఉల్లంఘనకు ఈ అక్రమాలు దారితీస్తున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. ఎన్నికల పారదర్శకత కోసం ప్రతి పోలింగ్ కేంద్రంలో ఫింగర్ ప్రింట్ లేదా ఐరిస్ ఆధారిత బయోమెట్రిక్ ధృవీకరణ వ్యవస్థను ప్రవేశపెట్టాలని, ఓటరు గుర్తింపు ప్రక్రియను ఆధునిక సాంకేతికతతో బలోపేతం చేయాలని సూచించారు.అదే విధంగా ఒక వ్యక్తి ఒకే ఓటు వేయగలిగేలా సాంకేతిక నియంత్రణలు, బోగస్ ఓటింగ్ నివారణకు ప్రత్యేక పర్యవేక్షణ వ్యవస్థ, సిసిటీవీ, డిజిటల్ మానిటరింగ్ ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు.ఈ అంశం పై నిపుణుల కమిటీ ఏర్పాటు చేసి సమగ్ర నివేదిక ఆధారంగా తగిన విధాన నిర్ణయం తీసుకోవాలని ఆయన కోరారు..

## లారీ, స్కూటీ ఢీ



**తెరాటిగూడెం యువకుడు శ్రీకాంత్ మృతి**

**గుర్రంపోడు: ఏప్రిల్ 20 (జనంసాక్షి)**

గుర్రంపోడు గ్రామ శివారులోని సెసీలేటి వాగు వద్ద ఆదివారం రాత్రి జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో ఒక యువకుడు అక్కడికక్కడే మృతి చెందాడు. అతివేగంగా వచ్చిన లారీ స్కూటీని ఢీకొట్టడంతో ఈ విషాదం చోటుచేసుకుంది.ఘటన వివరాలు:పోలీసులు మరియు స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. తెరటిగూడెం గ్రామానికి చెందిన శిరాబోయిన శ్రీకాంత్ (22), వృత్తిరీత్యా సూతరిమేస్త్రి. నిన్న రాత్రి సుమారు 10 గంటల సమయంలో పోచంపల్లికి చెందిన ఈరటి హరి కృష్ణతో కలిసి డియో స్కూటీ (౧ఉ07ఉ1941) పై నల్గొండ నుండి గుర్రంపోడు వైపు వస్తున్నారు.అదే సమయంలో గుర్రంపోడు నుండి నల్గొండ వైపు అతివేగంగా, అజాగ్రత్తగా వెళ్తున్న లారీ (ఋ04జం9174), సెసీలేటి వాగు సమీపంలో స్కూటీని బలంగా ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో స్కూటీ నడుపుతున్న హరి కృష్ణ ఎగిరి పక్కనే ఉన్న కంప చెట్లలో పడగా, వెనుక కూర్చున్న శ్రీకాంత్ లారీపై పడి, అనంతరం రోడ్డుపై పడ్డాడు. తలకు తీవ్ర గాయాలు కావడంతో శ్రీకాంత్ అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయాడు.కేసు నమోదు:మృతుడు శ్రీకాంత్ భార్య అంజలి ఇచ్చిన ఫిర్యాదు మేరకు గుర్రంపోడు పోలీసులు కేసు నమోదు చేశారు. లారీ డ్రైవర్ సామ ధనంజన్ రెడ్డి నిర్లక్ష్యం వల్లే ఈ ప్రమాదం జరిగిందని ప్రాథమికంగా నిర్ధారించారు. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు. మృతుడికి భార్య, కుటుంబ సభ్యులు ఉన్నారు. యువకుడి మృతితో తెరటిగూడెం గ్రామంలో విషాద ఛాయలు అలముకున్నాయి.

## మర్రిగూడలో నూతన శ్రీరామ మందిర నిర్మాణానికి శంకుస్థాపన



**మర్రిగూడ, ఏప్రిల్ 20 (జనంసాక్షి)**

మర్రిగూడ మండల కేంద్రంలో సోమవారం నూతన శ్రీరామ మందిర నిర్మాణానికి శంకుస్థాపన ఘనంగా జరిగింది. గ్రామ ప్రజలంతా ఆయురారోగ్యాలతో, పశు సంపదలతో, పాడిపంటలతో సుభిక్షంగా ఉండాలని ఆకాంక్షిస్తూ మర్రిగూడ సర్పంచ్ వీరమళ్ళ శిరీష లోకేష్ గౌడ్ చేతుల మీదుగా శంకుస్థాపన కార్యక్రమం నిర్వహించారు.గ్రామ పెద్దలు, ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో అర్చకులచే ప్రత్యేక పూజలు, హోమం నిర్వహించారు.ఈ పవిత్ర కార్యక్రమంలో గ్రామ పెద్దలు,గుమ్మకొండ విఠల్ రెడ్డి, ఆలయ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు, ప్రజా ప్రతినిధులు, పెద్ద సంఖ్యలో మహిళలు, యువకులు, భక్తులు ఉత్సాహంగా పాల్గొన్నారు. శ్రీరాముని నామస్మరణతో గ్రామ వాతావరణం భక్తిభావంతో మార్మోగింది.

# ఈ అవార్డు వెనుక ఎన్నో కష్టాలు అనుభవించా: అనిల్ కుమార్

**❑ దేవరకొండ వాసి కి డా. బి.ఆర్. అంబేద్కర్ ఎక్సలెన్స్ అవార్డ్-2026 ❑త్వరలో ఒక ఫౌండేషన్ ఏర్పాటు ❑ప్రతి ఒక్క పేద వారికి ఎంతోకొంత సహాయం చేయాలన్నదే నా ముఖ్య ఉద్దేశం ❑మానవసేవే-మాధవసేవ అంటున్న అనిల్ కుమార్ ❑ డా. బీ.ఆర్ అంబేద్కర్ ఎక్సలేన్స్ 2026 అవార్డును అందుకున్న నేనావత్ అనిల్ కుమార్**



**దేవరకొండ, ఏప్రిల్ 20(జనం సాక్షి)**

నల్గొండ జిల్లా దేవరకొండ మండలం అచ్చమ్మకుంట తండా గ్రామ పంచాయతీకి చెందిన నేనావత్ అనిల్ కుమార్ కి ఆదివారం హైదరాబాద్ చిక్కడపల్లిలోని శ్రీ త్యాగరాయగాన సభలో ముఖ్య అతిథులు యాక్టర్స్ డాక్టర్.బాలిరెడ్డి పృధ్వీ రాజ్ మరియు తెలుగు హీరో రాంకీ చేతుల మీదుగా డా. బి.ఆర్ అంబేద్కర్ ఎక్సలెన్స్-2026 అవార్డును అందుకున్నారు.ఈ సందర్భంగా పృధ్వీరాజ్, హీరో రాంకీ మాట్లాడుతూ.... గ్లోబల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో వివిధ రంగాలలో విశేష సేవ కార్యక్రమాల నందు అనిల్ కృషి చేశారని,డావ్ ఆర్ఫనేజ్ ట్రస్ట్ మేనేజర్ డైరెక్టర్ గా చేస్తూ సుమారు 20 మంది తల్లిదండ్రులు లేని పిల్లలను,రోడ్ సైడ్ ఉన్న పిల్లలను అన్ని విధాలుగా ముందుండి, వారికి చదువుపిస్తున్నారని,చిన్న తనంలోనే గొప్ప గొప్ప కార్యక్రమాలకు అనిల్ కుమార్ శ్రీకారం చుట్టారని అన్నారు.ఎల్లప్పుడూ ఇలానే సహాయ సహకారాలు చేస్తూ ముందుకు సాగాలని అనిల్ కుమార్ ని కొనియాడారు. ఈ సందర్భంగా అనిల్ కుమార్ మాట్లాడుతూ నేను హిమగిరినగర్ కాలనీ,రాజేంద్రనగర్ లోని డావ్ ఆర్ఫనేజ్ ట్రస్ట్ లో గత మూడు సంవత్సరాలుగా మేనేజింగ్ డైరెక్టర్ గా చేస్తున్నాను. ట్రస్ట్ చైర్మన్ అయిన రామాపురం మల్లేష్ మరియు ఈస్టర్ రాణి ఈ ట్రస్ట్ ను స్థాపించారు. ఈ ట్రస్ట్ లో సుమారు 20 మంది తల్లిదండ్రులు లేని అనాథ పిల్లలు ఉన్నారు. మేము సంపాదించే రూపాయిలో సగ భాగం పిల్లల ఖర్చులకు పెడుతున్నామని అన్నారు. కొన్ని సందర్భాలలో మా ఇల్లు గడవలేని పరిస్థితులలో కూడా అప్పులు చేసి మరీ అన్ని మేమై పిల్లలను చూసుకుంటూ దగ్గరలో ప్రభుత్వ పాఠశాలలో చదివిస్తున్నామని,విద్యతో వారికి ఒక ఉన్నత స్థానాలకు తీసుకు రావలని మా ట్రస్ట్ యొక్క చిన్న ప్రయత్నం అని,వారు ఉన్నత స్థాయిలో చేరుకొని, ఇలాంటి మరెన్నో సేవలు అందించి,పేదరికం,ఒంటరితనం అనేది లేకుండా చేయలనేదే మా ముఖ్య ఉదేశ్యం అని అన్నారు. డోనేషన్ కావాలని ఒకరిని ఆశ్రయించగా, మా మొఖం మీదే మేము అలాంటివి ఇవ్వము అనేశారని,ఆ రోజు నుండి డొనేషన్ ఎవరిని అడగలేదని ధీమాగా తెలిపారు. నా మీద నమ్మకంతో వారు నన్ను మేనేజింగ్ డైరెక్టర్ గా భాద్యతలు అప్పగించినందుకు వారికి రుణపడి ఉంటానని అన్నారు. ఈ విషయం గ్లోబల్ ఫౌండేషన్ దృష్టికి వెళ్ళాక, వారు చాలా రెస్పాన్స్ అయ్యారని, వారి నుండి కూడా మా ట్రస్ట్ కి సహాయ సహకారాలు అందాయని అన్నారు.దయచేసి, ఇప్పటికైనా డబ్బులు ఉన్న వారు ముందుకొచ్చి మీకు తోచిన సహాయం చేయాలని,సహాయం అంటే కేవలం డబ్బే ఇవ్వాలని కాదు.మానవ సేవే మాధవ సేవ అని ఈ సందర్భంగా తెలియజేశారు. ఇప్పుడున్న ట్రస్ట్ లో కొనసాగుతూ త్వరలో ఒక నూతన ఫౌండేషన్ ఏర్పాటు చేసి ప్రజలకు అవసరమయ్యే కార్యక్రమాలు చేయాలన్నదే తన ముఖ్య లక్ష్యమని అనిల్ కుమార్ తెలిపారు.



## మున్సిపల్ చైర్‌పర్సన్ చొరవతో పట్టణ రహదారుల శుభ్రతకు 'స్వీపింగ్ మెషిన్' పునఃప్రారంభం

**దేవరకొండ, ఏప్రిల్ 20(జనం సాక్షి )**

మున్సిపల్ చైర్‌పర్సన్ పున్న శైలజ వెంకటేశ్వర్లు ప్రత్యేక చొరవతో పట్టణంలోని ప్రధాన రహదారులను శుభ్రపరిచే 'స్వీపింగ్ మెషిన్ సోమవారం నుండి తిరిగి రోడ్డెక్కింది. గత కొంతకాలంగా వినియోగంలో లేని ఈ యంత్రాన్ని, పట్టణ పారిశుధ్యాన్ని మెరుగుపరచాలనే ఉద్దేశంతో ఆమె మళ్ళీ అందుబాటులోకి తీసుకువచ్చారు.ఈ సందర్భంగా చైర్‌పర్సన్ మాట్లాడుతూ ప్రధాన రహదారులపై పేరుకుపోయిన ధూళి, చెత్తను వేగంగా తొలగించడానికి ఈ మెషిన్ ఎంతో దోహదపడుతుంది.రోడ్ల శుభ్రతకు యంత్రాన్ని వాడటం వల్ల, అక్కడ పనిచేసే పారిశుధ్య సిబ్బందిని ఇతర వార్డుల్లోని అంతర్గత వీధుల శుభ్రతకు కేటాయించే అవకాశం ఉంటుంది. దీనివల్ల పట్టణమంతా ఏకకాలంలో పరిశుభ్రంగా మారుతుంది.అందుబాటులో ఉన్న అన్ని వనరులను, సాంకేతికతను ఉపయోగించుకుంటూ పట్టణాన్ని ఆదర్శవంతంగా, పరిశుభ్రంగా తీర్చిదిద్దడమే మా ప్రథమ ప్రాధాన్యత అని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ పూర్ణచందర్, శానిటరీ ఇన్‌స్పెక్టర్ శంకర్ గౌడ్, గుత్తే జవాన్లు మరియు పారిశుద్ధ్య కార్మికులు పాల్గొన్నారు.



# జూపెడలో చలివేంద్రం ప్రారంభం

**తిరుమలాయపాలెం, (జనంసాక్షి) :**
ఎండల తీవ్రత పెరుగుతున్న నేపథ్యంలో ప్రజలకు ఉపశమనం కల్పించేందుకు జూపెడ గ్రామంలో చలివేంద్రాన్ని శనివారం ప్రారంభించారు. గ్రామ సర్పంచ్ వనవాసం నరేందర్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ రాజశేఖర్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా గ్రామ ప్రజలకు తాగునీటి సౌకర్యం కల్పించడం ద్వారా వేసవి కాలంలో ఇబ్బందులు తగ్గుతాయని సర్పంచ్ తెలిపారు. కార్యక్రమంలో వార్డు సభ్యులు టీ విజయ, గడ్డం ప్రభాకర్ రెడ్డి, సంపూర్ణ రామ్మూర్తి, శ్రీకాంత్, నందిపాటి ఉమా, వెంకన్న పాల్గొన్నారు. గ్రామ పెద్దలు ఇందుర్తి మల్లారెడ్డి, తిప్పారెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, బి వెంకన్న, గోపాలమిత్ర వీరబాబు, గ్రామ దీపిక వసంత, అంగన్వాడీ టీచర్ పులమ్మ, మధు, వెంకన్న, తిప్పారెడ్డి బుచ్చిరెడ్డి, లింగరాజు, మల్సూరు తదితరులు హాజరయ్యారు.

# మొక్కజొన్న రైతుల సమస్యలు పరిష్కరించాలి



**ఖమ్మం, (జనంసాక్షి) :**
అకాల వర్షాల కారణంగా మొక్కజొన్న రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న నేపథ్యంలో, వారి సమస్యలను తక్షణమే పరిష్కరించాలని రైతు సంఘాల నేతలు డిమాండ్ చేశారు. ఏప్రిల్ నెలలో మార్కెట్ కేంద్రాలు ఏర్పాటు చేయడం వల్ల రైతులకు కాకుండా దళారులకు లాభం చేకూరుతుం దని వారు విమర్శించారు. పిండిప్రోలు రాయల వెంకట్ నారాయణ భవనంలో కమ్మకోమటి నాగేశ్వరరావు అధ్యక్షతన జరిగిన సంయుక్త సంఘాల జనరల్ బాడీ సమావేశంలో ఏఐయుకేఎస్ జిల్లా అధ్యక్షుడు మల్లీ దు నాగేశ్వరరావు, ఏఐపీకేఎంఎస్ రాష్ట్ర సహాయ కార్యదర్శి బందెల వెంకయ్య మాట్లాడుతూ పలు కీలక డిమాండ్లు చేశారు. ఖమ్మం జిల్లాలోని అన్ని గ్రామాల్లో మార్కెట్ కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి, అకాల వర్షాలు పడకముందే రైతుల పంటలను కొనుగోలు చేయాలని కోరారు. ప్రస్తుతం ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధర క్వింటాకు రూ.2400 సరిపోదని, పెరిగిన వ్యయాల దృష్ట్యా అదనంగా రూ.500 బోనస్ ప్రకటించాలని విజ్ఞప్తి చేశారు. కొనుగోలు చేసిన పంటకు సంబంధించిన చెల్లింపులను నేరుగా కౌలు రైతుల ఖాతాల్లో జమ చేయాలని సూచించారు. లైసెన్స్ లేకుండా కొనుగోలు చేస్తున్న వ్యాపారులు, వారికి సహకరిస్తున్న దళారులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. 'తారం' పేరుతో క్వింటాకు మూడు కిలోల కోత విధించడం ద్వారా జరుగుతున్న దోపిడీని అరికట్టాలని కోరారు. రైతులు పండించిన మొత్తం పంటను పరిమితులు విధించకుండా కొనుగోలు చేయాలని తెలిపారు. మార్కెట్ అధికారులు తేమ శాతం పేరుతో రైతులను ఇబ్బందులకు గురిచేస్తున్నారని ఆరోపించారు. ప్రస్తుతం అమల్లో ఉన్న 12 శాతం తేమ పరిమితిని 20 శాతానికి పెంచాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో రైతు సంఘాల నాయకులు కమ్మకోమటి నాగేశ్వరరావు, తిమ్మిడి హనుమంతరావు, బానోత్ శంకర్, కుర్ర వెంకన్న, ఎడ్లపల్లి నవీన్, పులుగుజ్జు వెంకటస్వామి, ఆరంపల్లి వెంకన్న, సోమనపల్లి వెంకటేశ్వర్లు, రెంటాల యాదగిరి, వీర్ల వెంకట అప్పారావు, నామ వీరభద్రం తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా 'రెజొ కేజీ గ్రాడ్యుయేషన్' వేడుకలు

**ఖమ్మం, (జనంసాక్షి) :**



శ్రీనగర్ కాలనీలోని స్టెమ్‌స్పార్క్ రెజొనెన్స్ స్కూల్‌లో కేజీ విద్యార్థుల కోసం నిర్వహించిన 'రెజొ కేజీ గ్రాడ్యుయేషన్' వేడుకలు సోమవారం ఉత్సాహభరితంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఖమ్మం నగరానికి చెందిన యూరాలజిస్ట్ డా. జి. రాఘవేంద్ర హాజరై విద్యార్థులకు స్నాతకోత్సవ పట్టాలు అందజేశారు. కార్యక్రమాన్ని స్కూల్ డైరెక్టర్లు కొండా శ్రీధర్ రావు, కొండా కృష్ణవేణి జ్యోతి ప్రజ్వలనతో ప్రారంభించారు. అనంతరం కేజీ చిన్నారులు స్నాతకోత్సవ వేషధారణలో వేదికపైకి వచ్చి పట్టాలు అందుకుంటూ హర్షాతిరేకం వ్యక్తం చేశారు. చిన్నారుల ఆటలు, పాటలు ప్రాంగణాన్ని పండుగ వాతావరణంతో కళకళలాడేలా చేశాయి. ఈ సందర్భంగా డా. జి. రాఘవేంద్ర మాట్లాడుతూ, కేజీ స్థాయిలో గ్రాడ్యుయేషన్ నిర్వహించడం విద్యార్థుల్లో కొత్త ఉత్సాహాన్ని నింపుతుందని తెలిపారు. నర్సరీ, ఎల్‌కేజీ, యూకేజీ పూర్తి చేసి మొదటి తరగతిలోకి అడుగుపెడుతున్న విద్యార్థులకు అభినందనలు తెలియజేశారు. వేసవి సెలవుల్లో బంధువుల వద్ద గడపడం ద్వారా మంచి విలువలు, మానవ సంబంధాలు పెంపొందుతాయని సూచించారు. చిన్ననాటి నుంచే స్వయంప్రతిపత్తిని అలవాటు చేయా లని సూచించారు. విద్యార్థుల సర్వతోముఖ అభివృద్ధి లక్ష్యంగా పాఠ్యబోధన కొనసాగిస్తున్నా మని తెలిపారు. డైరెక్టర్ కొండా కృష్ణవేణి మాట్లాడుతూ, ఇటువంటి కార్యక్రమాలు చిన్నారుల్లో చదువుపై ఆసక్తిని పెంచుతాయని చెప్పారు. ఉపాధ్యాయులు, తల్లిదండ్రుల సహకారాన్ని ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొని వేడుకలను విజయవంతం చేశారు.

# చలివేంద్రం ప్రారంభం

**బాటసారుల దాహార్తిని తీర్చడమే లక్ష్యం:సర్పంచ్ ఆరూరి నరేష్**



**మాదుగులపల్లి, ఏప్రిల్ 20( జనంసాక్షి ):**
మండల కేంద్రంలో వేసవి తాపాన్ని దృష్టిలో ఉంచుకుని ప్రజల సౌకర్యార్థం చలివేంద్రాన్ని ఏర్పాటు చేశారు. స్థానిక సర్పంచ్ ఆరూరి నరేష్ ఆధ్వర్యంలో సోమవారం ఈ కేంద్రాన్ని ప్రారంభించారు ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ ప్రభుత్వ నిబంధనల ప్రకారం మండల కేంద్రంలో ప్రజలు బాటసారుల దాహార్తిని తీర్చేందుకు ఈ చలివేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు ఎండలు తీవ్రమవుతున్న నేపథ్యంలో ప్రజలకు స్వచ్ఛమైన తాగునీరు అందుబాటులో ఉండాలనే ఉద్దేశంతో ఈ నిర్ణయం తీసుకున్నామని ఆయన పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో ఇన్చార్జి ఎంపీడీవో సంగీత, ఉప సర్పంచ్ మల్లేపల్లి వెంకన్న, పంచాయతీ కార్యదర్శి కాసిం పాల్గొని చలివేంద్రాన్ని పరిశీలించారు ప్రభుత్వం సూచించిన మార్గదర్శకాలను పాటిస్తూ, పంచాయతీ యంత్రాంగం ప్రజలకు అందుబాటులో ఉండాలని వారు సూచించారు ఈ కార్యక్రమంలో ఇతర స్థానిక ప్రజాప్రతినిధులు, పంచాయతీ సిబ్బంది మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

# ములకలపల్లి సంత వేలం 96,000

**ములకలపల్లి (ఏప్రిల్ 21) జనంసాక్షి :**
ములకలపల్లి గ్రామ పంచాయతీ కార్యాలయంలో సంత వేలంపాట నిర్వహించడం జరిగింది. స్థానిక సర్పంచ్ కోర్సా చంద్రలేఖ అధ్యక్షతన, మండల పంచాయతీ అధికారి రమేష్ బాబు పర్యవేక్షణలో ఈ కూరగాయల సంత వేలంపాటను నిర్వహించారు.ఈ వేలాన్ని ములకలపల్లి గ్రామానికి చెందిన సంగం.జయంత్ 96 వేలకు దక్కించుకోవడం జరిగింది .ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ లలితారావు,వార్డు సభ్యులు, ప్రజా ప్రతినిధులు, గ్రామ పెద్దలు,మీడియా మిత్రులు పాల్గొనడం జరిగింది.



# మధిరలో ఘనంగా చంద్రబాబు నాయుడు జన్మదిన వేడుకలు



మధిర, ఏప్రిల్ 20 (జనంసాక్షి) :
దార్శనికుడు, నవ్యాంధ్రప్రదేశ్ రూపకర్త, తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు, ఆంధ్ర ప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుగ 76వ జన్మదినో త్సవాన్ని, టిడిపి రాష్ట్ర నాయకులు చేకూరి శేఖర్ బాబు ఆధ్వర్యంలో మధిర పట్టణ టిడిపి బాధ్యులు చెరుకూరి కృష్ణారావు నిర్వహణలో తెలుగుదేశం నాయకులు, కార్యకర్తలు సోమవారం మధిర లో ఘనంగా నిర్వహించారు.ముందుగా బంజారా కాలనీలో వున్న శ్రీ వేంకటేశ్వర స్వామి దేవాలయానికి నాయకులంతా తరలివెళ్లి, చంద్రబాబు నాయుడు వారి సతీమణి భువనేశ్వరి, కుమారుడు లోకేష్ బాబు, మనవడు దేవాన్ష్ పేరున ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రాంగణంలో కేక్ కటింగ్ చేసి అందరికీ పంచారు. నిరంతర ప్రజా సేవలందించటానికి బాబుకి ఆయు రారోగ్యాలు ప్రసాదించాలని ఏవిధమైన రాజకీయ అడ్డంకులు లేకుండా సుభిక్ష పరిపాలన అందించాలని ప్రార్థించారు. 100 పడకల ప్రభుత్వాసుపత్రి లో వున్న రోగులకు పండ్లు, మజ్జిగ పాకెట్లు అందించారు. ఆర్ కె ఫౌండేషన్ ఆధ్వర్యంలో నడుస్తున్న వృద్ధుల మధ్య కేక్ కట్ చేసి వారికి తినిపించారు. పండ్లు, బిస్కట్లు, మధ్యాహ్న భోజనం వృద్ధులకు ఏర్పాటు చేసారు. అనంతరం మదర్ థెరిస్సా దివ్యాంగుల సదనంలో కేక్ కట్ చేసి వారికి పంచారు. సదనంలోని దివ్యాంగులకు భోజనం వడ్డించారు. ఈ సందర్భంగా చేకూరి శేఖర్ బాబు మాట్లాడుతూ మానవసేవే మాధవసేవ అన్నట్లుగా ఈరోజు చంద్రబాబు పుట్టినరోజును పురస్కరించుకుని వృద్ధులకు, దివ్యాంగులకు, అన్నవితరణ చేయటం జరిగిందని అదేవిధంగా ఆసుపత్రిలోని రోగులకు పండ్లు, మజ్జిగ పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు. బాబు పుట్టినరోజు సందర్భంగా ఈరోజు ఏపి లో రాష్ట్ర వ్యాప్తంగా వున్న అన్ని అన్న క్యాంటీన్ లలో ఉచితంగా భోజనాన్ని అందించే విధంగా భువనేశ్వరిగారు 76 లక్షల రూపాయలు అన్నదాన ట్రస్టు కు విరాళంగా ఇచ్చారని గుర్తుచేసారు. ప్రజలందరి దీవెనలు, ఆశీస్సులతో బాబుగారు పదికాలాలపాటు పేదలకు సేవలందించాలని ఆకాంక్షించారు. కార్యక్రమానికి అధ్యక్షత వహించిన పట్టణ టిడిపి బాధ్యులు చెరుకూరి కృష్ణారావు మాట్లాడుతూ చంద్రబాబు సంక్షేమ పాలన తెలంగాణలో కూడా రావాలని ప్రజలు కోరుకుంటున్నారని, వచ్చే ఎన్నికల నాటికి టిడిపి ఈ రాష్ట్రంలో బలమైన శక్తిగా ఎదుగుతుందని ఆశాభావం వ్యక్తంచేసారు. ఐటిడిపి రాష్ట్ర మాజీ ప్రధాన కార్యదర్శి వేమూరి సునీల్ మాట్లాడుతూ, ఏపిలో చిన్నాభిన్నమైన ఆర్థిక వ్యవస్థ ను గాడిలో పెట్టడానికి, ఎన్నికల్లో యిచ్చిన పథకాలు విజయవంతంగా అమలుచేయడానికి నిరంతరంగా శ్రమిస్తున్న శ్రామికుడు చంద్రబాబు మరెన్నో పుట్టినరోజులు జరుపుకోవాలని కోరారు. కార్యక్రమంలో మున్సిపాలిటీ కౌన్సిలర్లు వంకాయలపాటి వెంకట నాగేశ్వరరావు, ములకలపల్లి వినయ్, బోడేపూడి రేవతి, టిడిపి నాయకులు మేడా వెంకటేశ్వరరావు, చెరుకుమల్లి విజయ్ కుమార్, గడ్డం.రమేష్, చావా అప్పారావు, యర్రం వెంకటకృష్ణ, కర్నాటి వీరభద్రరావు,దేవభక్తుని వెంకట్, బోడేపూడి వెంకటేశ్వరరావు, ఈదర వెంకటేశ్వర రావు, నాగభైరు చౌదరి, వాసిరెడ్డి ఉపేంద్ర,పత్తిపాటి.కృష్ణారావు, ఈదర రామకృష్ణ, జమ్ముల కోటేశ్వరరావు తదితరులు పాల్గొని చంద్రబాబు గారికి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు.

## నాంపల్లి మండల కేంద్రంలో తెలంగాణా పబ్లిక్ స్కూల్ ఏర్పాటు చేయాలి

○బీజేవైఎం నాంపల్లి మండల అధ్యక్షులు నాంపల్లి సతీష్

○మునుగోడు నియోజకవర్గానికి హాస్పిటల్స్, స్కూల్లు ఏవి వచ్చిన చండూర్, చౌటుప్పల్, మునుగోడు కేనా

○ నాంపల్లి మునుగోడు నియోజకవర్గంలో లేదా..? ఎందుకు నాంపల్లి మీద ఇంత చిన్నచూపు

**నాంపల్లి, ఏప్రిల్ 20(జనం సాక్షి)**



తెలంగాణా ప్రభుత్వం ప్రతిష్టత్మకంగా చేపట్టిన తెలంగాణా పబ్లిక్ స్కూల్ ని నాంపల్లి మండలం కేంద్రంలో ఏర్పాటు చేయాలనీ భారతీయ జనతా యువమోర్చ నాంపల్లి మండల అధ్యక్షులు నాంపల్లి సతీష్ డిమాండ్ చేశారు.ఒకటవ తరగతి నుండి ఇంటర్మీడియట్ వరకు ఒకే దగ్గర నాణ్యమైన విద్య అందడంతో గ్రామీణ ప్రాంతాల విద్యార్థులకి లబ్ది చేకూరుతుందని అన్నారు.మా మండలానికి ఎందుకు కేటాయిస్తలేరు మునుగోడులో భాగం కదా మా నాంపల్లి మండలం ఎందుకు ఇంత వివక్ష నాంపల్లి మండలం మీద అని మండిపడ్డారు.నూతనంగా ఎంపిక అయిన ఈ తెలంగాణా పబ్లిక్ స్కూల్ ని ఆయిన మా నాంపల్లి మండలానికి కేటాయించండి అని విద్యార్థుల పక్షాన డిమాండ్ చేశారు.లేనిపక్షంలో నాంపల్లి మండల కేంద్రంగా బీజేవైఎం ఆధ్వర్యంలో విద్యార్థులతో కలిసి మండల వ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు.

## తెలంగాణా పబ్లిక్ స్కూల్ ఏర్పాటుకు నాంపల్లి కి అర్హత లేదా..?

**నాంపల్లి మండల బిఆర్ఎస్ ప్రచార కార్యదర్శి కోన్ రెడ్డి ఏడుకొండలు**

**నాంపల్లి వెనకబడ్డ మండలమా.. వెనక పడవేసిన మండలమా..**

**నాంపల్లి, ఏప్రిల్ 20(జనంసాక్షి)**



తెలంగాణా ప్రభుత్వం ప్రతిష్టత్మకంగా చేపట్టిన తెలంగాణా పబ్లిక్ స్కూల్ ని నాంపల్లి మండలం కేంద్రంలో ఏర్పాటు చేయలని నాంపల్లి మండల బిఆర్ఎస్ ప్రచార కార్యదర్శి కోన్ రెడ్డి ఏడుకొండలు డిమాండ్ చేశారు. ఒకటవ తరగతి నుండి ఇంటర్మీడియట్ వరకు ఒకే దగ్గర నాణ్యమైన విద్య అందడంతో గ్రామీణ ప్రాంతాల విద్యార్థులకి లబ్ది చేకూరుతుందని అన్నారు.మునుగోడు నియోజకవర్గంలో మారుమూల వెనుకబడిన మండలంగా వున్నా నాంపల్లి మండల కేంద్రంలో ఈ స్కూల్ ఏర్పాటు చేసినట్లయితే బడుగు బలహీన పేద విద్యార్థుల భవిష్యత్తుకు దోహద పడుతుందని తెలిపారు.మా మండలానికి ఎందుకు కేటాయిస్తలేరు మునుగోడులో భాగం కదా మా నాంపల్లి మండలం ఎందుకు ఇంత వివక్ష నాంపల్లి మండలం మీద అని మండిపడ్డారు.నూతనంగా ఎంపిక అయిన ఈ తెలంగాణా పబ్లిక్ స్కూల్ ని ఆయిన మా నాంపల్లి మండలానికి కేటాయించండి అని విద్యార్థుల పక్షాన డిమాండ్ చేశారు.

## రాజ్ మెమోరియల్ మినీ నైట్ క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభం

**సూర్యాపేట(జనంసాక్షి):**

జిల్లా కేంద్రంలోని శ్రీసరస్వతి విద్యా నిలయం గ్రౌండ్ లో ఆర్కా ఎస్ఎస్ కె క్రికెట్ క్లబ్ ఆధ్వర్యంలో రాజ్ మెమోరియల్ ఏ మినీ నైట్ క్రికెట్ టోర్నమెంటును మున్సిపల్ వైస్ చైర్మన్ ఎండీ.షఫీఉల్లా సోమవారం ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడలతో శారీరక దృఢత్వంతో పాటు స్నేహభావం పెంపొందుతుందని అన్నారు.నేటి బిజీ లైఫ్ లో అందరూ పాల్గొనేలా మినీ నైట్ క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించడం అభినందనీయం అన్నారు.అనంతరం క్రికెట్ టోర్నమెంట్ నిర్వాహకులు మాట్లాడుతూ ఐదు రోజులపాటు కొనసాగే ఈ క్రికెట్ టోర్నమెంట్ కు క్రీడాకారుల నుంచి మంచి స్పందన వచ్చిందని తెలిపారు.తమ సన్నిహితులు చక్రహరి నాగరాజు జ్ఞాపకార్థం ఆర్కా ఎస్ఎస్ కె క్రికెట్ క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఈ టోర్నమెంట్ నిర్వహణకు సహకరించిన సరస్వతి విద్యానిలయం మేనేజ్మెంట్, స్పాన్సర్లకు ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ కొంతం రాజేష్ రెడ్డి, పర్వతం శ్రీధర్, డాక్టర్ సుధీర్ కుమార్,డాక్టర్ యశ్వంత్, ఎండి.మోహినుద్దీన్, కొల్లూరి బాలకృష్ణ, పాండురంగాచారి, చక్రహరి లావణ్య,చక్రహరి అక్షయ్ రాజు,క్లబ్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.





### ఏనుగప్పయ్య నగర్‌లో

## నీటి ఎద్దడి సమస్య పరిష్కారం

**ములకలపల్లి ఏప్రిల్ 21 జనంసాక్షి :**

మూకమామిడి గ్రామ పంచాయితీ లో ఏనుగప్పయ్య నగర్ గ్రామంలో చేతి పంపు పాడవడంతో ఆ గ్రామ ప్రజలు స్థానిక సర్పంచ్ కోర్సా ఆదిలక్ష్మి దృష్టికి తీసుకురావడంతో వెంటనే పూర్తిగా పాడైన చేతి పంపును పరిశీలించి చేయించి ఏనుగప్పయ్య నగర్ గ్రామానికి నీటి ఎద్దడి సమస్యను పరిష్కరించినట్టు ఆమె తెలిపారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ వేసవికాలం లో నీటి ఎద్దడి నివారించాలని, పంచాయతీ ప్రజలకు తాగునీటి సమస్య లేకుండా చూడాలనీ,వేసవికాలం లో నీటి ఎద్దడి సమస్య రాకుండా ముందస్తు జాగ్రత్త తీసుకోవాలని అధికారులకు సూచించారు. ప్రతి ఒక్కరు కూడా మంచినీటిని పొదుపుగా వాడాలని అవసరానికి మించి నీటిని వృధా చేయకూడదని సూచించారు.ఈ కార్యక్రమంలో ఆర్డబ్ల్యూఎస్ ఏఈ వరప్రసాద్,పంచాయతీ కార్యదర్శి కేసుపాక శ్రీనివాసరావు,చేతి పంపు మెకానిక్ కారం వెంకటేశ్వర్లు,గ్రామ ప్రజలు మడివి గంగయ్య మడివి విజయ్ సోడే దేవా,మడకం కోశయ్య,మడకం దేవయ్య,మడివి గంగరాజ్,మడివి నందిని,జ్యోతి మరియు పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సీఐ బత్తులకు ఘనంగా జన్మదిన వేడుకలు

**టేకులపల్లి, ఏప్రిల్ 20(జనంసాక్షి):**





టేకులపల్లి సర్కిల్ ఇన్స్పెక్టర్ బత్తుల సత్యనారాయణ పుట్టినరోజు సందర్భంగా సోమవారం మండలంలోని పలువురు ప్రముఖులు, అధికారులు, సర్పంచులు, వివిధ రాజకీయ పార్టీ నాయకులు, పాత్రికేయులు, పలు గ్రామాల్లోని యువకులు ఘనంగా జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. పుట్టినరోజు సందర్భంగా ఎమ్మెల్యే కోరం కనకయ్య సోదరుడు కాంగ్రెస్ పార్టీ నాయకులు కోరం సురేందర్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి ఘనంగా వేడుకలు జరిపారు. ఈ వేడుకలో టేకులపల్లి ఎస్సై రాజేందర్,,ఆత్మ కమిటీ చైర్మన్ బోడ మంగీలాల్ నాయక్, మండల నాయకులు ఈది గణేష్, మోకాళ్ళ పోషాలు, సర్పంచ్ భూక్యా చందర్ సింగ్, రమేష్, దేవ్ సింగ్, సురేష్, హరి, కుమార్, లాలు, శ్రీను, వెంకటేష్ తదితరులు పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు.

## వెల్దేవి గ్రామానికి బస్సు సౌకర్యం కల్పించాలి

**అడ్డగూడూర్/ఏప్రిల్ 20( జనం సాక్షి ప్రతినిధి)**

అడ్డగూడూరు మండలంలోని వెల్దేవి గ్రామానికి బస్సు సౌకర్యం కల్పించాలని కోరుతూ గ్రామ సర్పంచ్ రాచకొండ రమేష్ గౌడ్ ఆధ్వర్యంలో యాదగిరిగుట్ట అసిస్టెంట్ మేనేజర్ కు వినతి పత్రం అందజేశారు. వెల్దేవి గ్రామం నుండి హైదరాబాద్ వరకు గత కొన్ని సంవత్సరాల నుండి రాత్రి బస్సుసర్వీస్ ను నడిపారు. ఈ మధ్యకాలంలో కొన్ని సంవత్సరాల నుండి బస్సు సర్వీస్ ను నిలిపివేశారు.నైట్ బస్సు లేక ప్రజలు చాలా ఇబ్బందులు పడుతున్నారు. సరైన రవాణా సదుపాయం లేకపోవడంతో ప్రైవేటు వాహనాలను ఆశ్రయించాల్సి వస్తుందని దీనివల్ల ఆర్థికపరంగా సమయపరంగా ఇబ్బంది ఎదురవుతున్నారని. ఆవేదన వ్యక్తం చేశారు. కావున ప్రజల సౌకర్యార్థం కోసం వెల్దేవి గ్రామానికి బస్సు సర్వీసు ను అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో బోడ యాదగిరి, బొమ్మగాని సైదులుతదితరులు పాల్గొన్నారు.







## గ్రామ పంచాయతీ నీటి పైపులపై అక్రమ మోటార్లు గ్రామంలో నీటి సంక్షోభం

**తిరుమలాయపాలెం, ఏప్రిల్ 20, జనంసాక్షి**

తిరుమలాయపాలెం మండల పరిధిలోని ఎర్రగడ్డ గ్రామంలో గ్రామ పంచాయతీ ద్వారా సరఫరా అయ్యే తాగునీటి పైపులపై కొంతమంది వ్యక్తులు అక్రమంగా మోటార్లు అమర్చడంతో గ్రామస్తులకు తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయి. ఈ మోటార్ల వల్ల నీటి ఒత్తిడి తగ్గిపోవడంతో చివరి ఇళ్లకు నీరు సరిగ్గా చేరడం లేదు. కొందరు వ్యక్తులు తమ ఇళ్లకు ఎక్కువ నీరు తీసుకునేందుకు ఈ విధంగా చట్టవిరుద్ధంగా వ్యవహరిస్తుండగా, సాధారణ ప్రజలు తాగునీటి కోసం ఇబ్బందులు పడుతున్నారు. పంచాయతీ అధికారులు ఈ విషయాన్ని గమనించినప్పటికీ ఇప్పటివరకు ఎటువంటి కఠిన చర్యలు తీసుకోకపోవడం పై గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. వెంటనే అక్రమ మోటార్లు తొలగించి, బాధ్యులపై చర్యలు తీసుకోవాలని గ్రామ ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

## రాగిబావిలో మృతుని కుటుంబాన్ని పరామర్శించిన బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు

**మోత్కూర్ ఏప్రిల్ 20 (జనంసాక్షి)**



యాదాద్రి భువనగిరి జిల్లా మోత్కూర్ మండలం రాగిబావి గ్రామంలో విషాదం నెలకొంది. గ్రామానికి చెందిన వార్డ్ సభ్యులు ఎలుగ యాదిరెడ్డి, సత్తిరెడ్డి తండ్రి అనారోగ్యంతో మృతిచెందగా, వారి కుటుంబాన్ని బిఆర్ఎస్ పార్టీ యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు కంచర్ల రామకృష్ణారెడ్డి పరామర్శించారు. ఈ సందర్భంగా మృతుని చిత్రపటానికి పూలమాలలు అర్పించి నివాళులు అర్పించారు. అనంతరం బాధిత కుటుంబ సభ్యులకు ధైర్యం చెబుతూ, పార్టీ తరఫున అండగా ఉంటామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు పసునూరి సత్తిరెడ్డి, మాజీ సర్పంచ్ రాంపాక నాగయ్య, బిఆర్ఎస్ నాయకులు మెండు చంద్రశేఖర్ రెడ్డి, పులగం దామోదర్ రెడ్డి, యెన్నం మధుసూదన్ రెడ్డి, ఎలుగ వెంకట్ రెడ్డి, అరిగే సాయిలు, కక్కిరేణి చంద్రయ్య, రాంపాక మల్లేష్, మెండు నర్సిరెడ్డి, జక్కుల కిష్టయ్య, పెసరు ఉపేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## నెల మాసిక నీకార్యక్రమంలో పాల్గొన్న జానారెడ్డి

**హాలియా. ఏప్రిల్ 20 జనంసాక్షి**

అనుముల మండలం కొరివేణిగూడెం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పసునూరి కిరణ్ రెడ్డి గారి తండ్రి పసునూరు సుధాకర్ రెడ్డి గారి నెల మాసిక కార్యక్రమంలో మాజీ మంత్రి వర్యులు శ్రీ కుందూరు జానారెడ్డి గారు పాల్గొన్నారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు ఈ సందర్భంగా మాట్లాడుతూ సుధాకర్ రెడ్డి గ్రామ అభివృద్ధికి పాటుపడేవారని ఆయన సేవలు కొనియాడారు .ఈ కార్యక్రమంలో కర్నాటి లింగా రెడ్డి, దేపా తిరుపతి రెడ్డి, గ్రామ సర్పంచి పేర్ల వసుమతి రవి, గార్లపాటి పండిత్ రెడ్డి, యాదగిరి రెడ్డి, సదాశివ రెడ్డి, మేరెడ్డి వెంకట నరసింహారెడ్డి, మాజీ ఎంపీటీసీ మేడ వెంకట నరసింహారెడ్డి, రమణ రెడ్డి, గుర్రం అమరేందర్ రెడ్డి, నకిరే కంటి సైదులు, నర్సింహా, లక్ష్మణ్, మంగయ్య, అంజి తదితరులు

